మన తుంగతుర్తి
నియోజకవర్గం ప్రత్యేక అనుబంధం
అనుదినం జనస్వరం
సూర్యాపేట జిల్లా
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ADVT Feature
పేజీలు : 8
సోమవారం 28 ఆగస్టు 2023

ప్రతి అడుగూ జనం కోసం

యువ కిశోరం



- కొత్త మున్సిపాలిటీలు, మండలాలతో అభివృద్ధికి బాటలు
- తిరుమలగిరి, మోత్కూరు మున్సిపాలిటీలకు రూ.20 కోట్లకు పైగా నిధులు
- అడ్డగూడూరు, నాగారం, మద్దిరాల మండలాల ఏర్పాటుతో మారిన రూపురేఖలు
- ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు అందుబాటులోకి సేవలు
- డబుల్ బీటీ రోడ్లు, హైలెవల్ బ్రిడ్జితో మెరుగైన రవాణా
- స్థానికంగా పెరిగిన వ్యాపార కార్యకలాపాలు
- నీటి సౌకర్యంతో భూములకు ధరలు పెరిగి డిమాండ్
- హామీలను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

ప్రతి అడుగూ జనం కోసం.. నిత్యం అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు సాగుతున్నారు తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్. ఆపదలో ఉన్న వారికి, పేదలకు తానున్నానంటూ ఆర్థిక చేయూతనిస్తూ ఆపద్భాంధవుడిగా నిలిచారు. నిత్యం పల్లెల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అధిక నిధులు తీసుకొచ్చి తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చేసిన అభివృద్ధిపై నవతెలంగాణ ప్రత్యేక కథనం...

నవతెలంగాణ-మోత్కూరు

గత పాలకుల వైఫల్యంతో ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా నిరాధరణకు గురైన తుంగతుర్తి నియోజకవర్గం గత పదేండ్లుగా ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ స్పెషల్ ఫోకస్ పెట్టడంతో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతున్నది. 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచే కిశోర్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడంతో పాటు తాను ఇచ్చిన హామీలను అమలు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారు. ప్రజలకు పాలనను, ప్రభుత్వ సేవలను చేరువ చేసేందుకు కొత్త మండలాలు, మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. ఆరు మండలాలతో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గంలో పెద్ద మండలాలైన మోత్కూరు నుంచి కొత్తగా అడ్డగూడూరు, నూతనకల్ నుంచి మద్దిరాల, తిరుమలగిరి, తుంగతుర్తి, అర్వపల్లి మండలాల నుంచి కొన్ని గ్రామాలను కలిపి నాగారం కేంద్రంగా కొత్త మండలాలు ఏర్పాటు చేయడంతో నియోజకవర్గంలో 9 మండలాలయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు వచ్చి అభివృద్ధి జరుగుతుందన్న ముందుచూపుతో కొన్ని ఇబ్బందులు తలెత్తినా ప్రజలను, స్థానిక నాయకులను ఒప్పించి నియోజకవర్గంలో తిరుమలగిరి, మోత్కూరును మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేశారు. కొత్త మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు సేవలు చేరువ కాగా, మున్సిపాలిటీలకు నిధులు పెరిగి దశలవారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

తిరుమలగిరి, మోత్కూరు మున్సిపాలిటీలకు రూ.కోట్లలో నిధులు

కొత్తగా ఏర్పడిన మోత్కూరు, తిరుమలగిరి మున్సిపాలిటీలకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ ఐడీసీ) నుంచి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రూ.20 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయించారు. మోత్కూరుకు స్పెషల్ గ్రాంట్స్ కింద మరో రూ.4 కోట్లు మంజూరు చేయించారు. ఇటీవల తిరుమలగిరిలో నిర్వహించిన ప్రగతి నివేదన సభలో ఎమ్మెల్యే కిశోర్ వినతి మేరకు మంత్రి కేటీఆర్ ఈ రెండు మున్సిపాలిటీలకు రూ.10 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. మోత్కూరులో రూ.కోటితో వైకుంఠధామం, రూ.3 కోట్లతో సీసీ రోడ్లు, రూ.2.50 కోట్లతో డివైడర్, సెంట్రల్ లైటింగ్, రూ.2 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు జరుగుతుండగా, రూ.కోటితో సైడ్ డ్రెన్ పనులు పూర్తయ్యాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.2.40 కోట్లు, మున్సిపల్ కొత్త భవనానికి రూ.4 కోట్లు, డంపింగ్ యార్డుకు రూ.కోటి, స్వాగత ఆర్చి రూ.30 లక్షలు, మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణకు రూ.1.30 కోట్లు, సీసీ రోడ్లకు రూ.కోటి, మెయిన్ రోడ్డు విస్తరణకు రూ.4 కోట్ల నిధులు కేటాయించగా ఆ పనులు జరగాల్సి ఉంది. తిరుమలగిరి మున్సిపాలిటీలో రూ.5 కోట్లతో కొత్త మున్సిపల్ భవనం, రూ.3 కోట్లతో ఆడిటోరియం, రూ.2 కోట్లతో డంపింగ్ యార్డు, రూ.6 కోట్లతో సీసీ, డ్రైనేజీలు, రూ.కోటితో కల్వర్టులు నిర్మించారు.

మిగతా2లో

అభివృద్ధికి చిరునామా... తిరుమలగిరి

- రూ.220 కోట్లతో 2,223 దళిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున లబ్ధి
- కొరత లేకుండా సాగు, తాగునీరు
- పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి
- రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ లక్ష్యంగా అడుగులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్. నియోజకవర్గ అభివృద్ధికోసం అధినాయకులను మెప్పించి, ఒప్పించి వేల కోట్ల రూపాయల తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా చేస్తున్నారు. అర్హులైన వారందరికీ, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. మండలాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చిన ఘనత ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కే దక్కుతుంది. మంత్రి జగదీశ్‌రెడ్డి ,కేటీఆర్ సహాయ సహకారాలు అండదండలతో ముందుకు సాగుతూ ప్రజలందరూ సుఖసంతోషంగా ఉండేవిధంగా సుపరిపాలన అందిస్తున్నారు. ప్రజలు మెచ్చిన పాలన చేస్తూ ప్రశంసలు అందుకుంటూ ముందుకు సాగుతున్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలు , రెండు మున్సిపాలిటీలలోనూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి గత 65 ఏండ్లలో జరగని అభివృద్ధిని 9 ఏండ్లలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చేసి చూపించారు. సీసీరోడ్లు, డ్రయినేజీలు, పల్లెప్రకృతివనాలు, నర్సరీలు, శ్మశానవాటికలు, డంపింగ్‌యార్డులు, క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశారు. మొదటగా మండలానికి మిషన్‌భగీరథ ద్వారా తాగునీరు, ఎస్సారెస్పీ కాలువల ద్వారా రెండు పంటలకు గోదావరి జలాలను అందించడం, మన ఊరు మనబడి పథకంలో భాగంగా రూ.5 కోట్లతో నిర్మాణాలు, నూతన హాస్టల్ భవనాలు ఐదు కోట్లతో, మున్సిపల్ భవనం రూ.5 కోట్లతో, సమీకృత మార్కెట్ మీటింగ్‌హాల్, ఎస్సీ కమ్యూనిటీహాల్, రెండు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి నాణ్యమైన కరెంటును అందించడం, రైతుల కోసం రైతు వేదికలు నిర్మించడం కొత్త గ్రామపంచాయతీలకు నూతన భవనాలు మంజూరు చేసి పనులు పురోగతిలో ఉంచడం ఆరోగ్య కేంద్రాల భవనాలు ఏర్పాటు చేసి మండలం అన్ని రంగాల్లో సుందరంగా అభివృద్ధి చేసి చూపించారు.

ప్రతి అడుగూ జనం కోసం...





మొదటి పేజీ తరువాయి..

రూ.25 లక్షలతో రెండు స్వాగత ఆర్చీలు, రూ.50 లక్షలతో బతుకమ్మ ఘాట్లు, రూ.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్, రూ.కోటి నిధులతో నాలా పనులు చేయనున్నారు. ఈ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదలవుతున్న గ్రాంట్‌తో విలీన గ్రామాలు, కాలనీల్లో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేస్తున్నారు. రెండు మున్సిపాలిటీల అభివద్ధిపై ఎమ్మెల్యే కిశోర్ కుమార్ ప్రత్యేక దష్టి సారించి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ అభివద్ధి పనుల ప్రగతిని పర్యవేక్షిస్తున్నారు.

కొత్త మండలాలతో మారిన రూపురేఖలు

ఉమ్మడి మండలాల్లో గ్రామపంచాయతీలుగా ఉన్న అడ్డగూడూరు, మద్దిరాల, నాగారం మండలాలుగాఏర్పాటు కావడంతో వాటి రూపురేఖలే మారిపోయాయి. గతంలో దూరంగా ఉన్న మండల కేంద్రాలకు పనులపై, ఇతర అవసరాలకు వెళ్లడానికి ప్రజలు ఇబ్బంది పడగా కొత్త మండలాల ఏర్పాటుతో చేరువలోనే ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి రావడం, పలు రకాల వసతులు, వ్యాపార సముదాయాలు రావడంతో ప్రజలకు అన్ని రకాల ఇబ్బందులు తొలగిపోయాయి. తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, బ్యాంకులు, మీసేవా కేంద్రాలు వచ్చి అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. మండల కేంద్రాలు కావడంతో భూములకు, ప్లాట్లకు, దుకాణాలు, హెూటళ్లు, వ్యాపార కేంద్రాలకు అద్దె షాపులకు డిమాండ్ పెరగడంతో కొత్తగా భవనాలు వెలుస్తున్నాయి. ఉమ్మడి మోత్కూరు మండలంలో మారుమూల గ్రామంగా ఉన్న అడ్డగూడూరు మండల కేంద్రం కావడంతో గతంతో పోల్చితే ప్రస్తుతం ఆ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఆ మండలం చుట్టూ డబుల్ రోడ్లు, జాతీయ రహదారులు రావడంతో అక్కడ అన్నింటికి డిమాండ్ అమాంతం పెరిగింది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న మానాయకుంట, గురజాల మధ్యన మూసీనదిపై బ్రిడ్జి పూర్తి కావడంతో రవాణా వసతి బాగా పెరిగింది. కొత్తగా ఏర్పడిన అడ్డగూడూరు, నాగారం, మద్దిరాల మూడు మండలాల మీదుగా నేషనల్ హైవేలు వెళ్లడంతో రాకపోకలు విపరీతంగా పెరిగాయి. భూముల రేట్లకైతే రెక్కలే వచ్చాయి. స్థానికంగానే వ్యాపార కార్యకలాపాలు కూడా పెరగడంతో ఉపాధి అవకాశాలు కూడా లభిస్తున్నాయి. ఈ పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి,ప్రజలకు ఇబ్బందులు తప్పి అన్ని రకాల సేవలు చేరువ కావడంతో ప్రజలు ఎమ్మెల్యే పని తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే కృషితోనే మున్సిపాలిటీ అభివృద్ధి

బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, 10వ వార్డు కౌన్సిలర్, మోత్కూరు



మోత్కూరు మున్సిపాలిటీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్తోనే అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నది. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే ఇదివరకే రూ.20 కోట్లు మంజూరు చేయించగా ఆ నిధులతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తిరుమలగిరి సభలో ఎమ్మెల్యే విన్నపం మేరకు మంత్రి కేటీఆర్ మరో రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రజలకు అన్నిరకాల వసతులు కల్పించేలా ప్రణాళికాబద్ధంగా పనులు జరుగుతున్నాయి.



తొమ్మిదేండ్లలో ఎన్నడూ జరగని అభివృద్ధి

నవతెలంగాణ-నాగారం

బీఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలనలో నాగారం బంగ్లా నుంచి తుంగతుర్తి వరకు సింగిల్‌రోడ్డును రెండు వరసల రహదారిగా విస్తరించారు. అలాగే నాగారం ఎక్స్‌రోడ్డు నుంచి గోపాలపురం వరకు రూ.4కోట్లతో నాలుగు లైన్ల రహదారి కోసం నిధులు మంజూరు చేశారు. అలాగే ఈటూరు నుంచి ఫణిగిరి స్టేజీ వరకు ఉన్న సింగిల్ రోడ్డును రూ.4కోట్ల నిధులతో నాలుగు వరుసల రహదారిగా మార్చేందుకు ఇటివల స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోక్‌కుమార్ శంకుస్థాపన చేశారు. నాగారం మండల కేంద్రంలో 132/32 విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేశారు. పసునూర్, వర్ధమానుకోట గ్రామాల్లో నూతన పశువైద్యశాలలు నిర్మించారు. వర్ధమానుకోటలో కేజీబీవీ భవన నిర్మాణం కొత్తగా చేపట్టారు. నూతన మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనాన్ని నిర్మించారు. నాగారం మండలాన్ని సబ్‌డివిజన్‌గా మార్చి పంచాయతీ రాజ్, విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పడిన నాగారం మండల కేంద్రంలో పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నాగారం మండలంలో నాగారం, వర్ధమానుకోట, ఫణిగిరి గ్రామాల్లో రైతువేదికలను నిర్మించారు. అలాగే వివిధ గ్రామాల్లో అంగన్‌వాడీలు, ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం జరుగుతుంది. మంత్రి జగదీశ్‌రెడ్డి స్వగ్రామమైన నాగారంలో ప్రత్యేక నిధులతో గ్రామంలో 80శాతం మేర సీసీరోడ్ల నిర్మాణం చేపట్టారు.



బిక్కేరులో చెక్ డ్యాంల నిర్మాణం

- చిన్ననీటి వనరుల పెంపే లక్ష్యం
- ఆరు చెక్ డ్యాంలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కిషోర్
- 80 శాతానికి పైగా పనులు పూర్తి
- నీటి ఎద్దడి తీరుతుందని రైతుల్లో ఆనందం



నవ తెలంగాణ-మోత్కూర్

సాగునీటి కాలువలు లేని ప్రాంతాల్లో చిన్న నీటి వనరులను అభివృద్ధి చేసి సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వాగులు వంకలు పై నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూర్, అడ్డగూడూరు, తిరుమలగిరి, నాగారం మండలాల్లోని రైతులు బిక్కేరు వాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఈ మండలాల గుండా బిక్కేరు వాగు ప్రవహిస్తుండడంతో బిక్కేరు వాగులో ఫిల్టర్ పాయింట్లు (చేతి బోర్లు) వేసుకుని వందల మంది రైతులు వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. బిక్కేరు వాగు ఒక్కసారి గట్టిగా పారిందంటే వానాకాలం పంటకు ఢోకా లేకున్నా యాసంగి పంటకు పూర్తిగా నీరందక పంటలు మధ్యలోనే ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. వేసవిలో తాగునీటికి కూడా కష్టాలు పడాల్సి వస్తుంది. బిక్కేరు వాగుపై చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టాలని రైతులు కూడా ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బిక్కేరు వాగుపై ఆధారపడి సాగు చేస్తున్న రైతాంగానికి రెండు పంటలకు నీరందించాలన్న లక్ష్యంతో చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయడం ద్వారా భూగర్భ జలాలు పెంచడం కోసం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నియోజకవర్గంలో ఆరు చోట్ల చెక్ డ్యాంలు మంజూరు చేయించారు.

ఆరు చెక్ డ్యాంలు... రూ.65 కోట్ల నిధులు

మోత్కూర్ మండలం సదర్శాపురంలో రూ.8.60 కోట్లతో 285 మీటర్ల పొడవు, అడ్డగూడూరు మండలం చిన్నపడిశాలలో రూ.8.50 కోట్లతో 180 మీటర్లు, ధర్మారంలో రూ.9.50 కోట్లతో 280 మీటర్లు, తిరుమలగిరి మండలం తాటిపాములలో రూ.11.50 కోట్లతో 400 మీటర్లు, అనంతారంలో రూ.15 కోట్లతో 385 కిలోమీటర్లు, నాగారం మండలం వర్ధమానుకోటలో రూ.12 కోట్లతో 305 మీటర్ల పొడవుతో చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టారు. వీటి నిర్మాణానికి రూ.65 కోట్ల నిధులు కూడా మంజూరు చేయడంతో పనులు చురుగ్గా సాగుతూ సదర్శాపురం, చిన్నపడిశాల, తాటిపాముల, అనంతారం చెక్ డ్యాంల పనులు 80 శాతం, ధర్మారంలో 40శాతం, వర్ధమానుకోటలో 30శాతం పనులు పూర్తయ్యాయి. వీటితో పాటు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మోత్కూర్, కొండగడపలో చెక్ డ్యాంల నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. చెక్ డ్యామ్ ల నిర్మాణం పూర్తయితే ఒక్కో చెక్ డ్యాం పరిధిలో సుమారు 2వేల ఎకరాలు సాగులోకి తేవడంతో పాటు 5 కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగి ఆ ప్రాంతంలో సాగు, తాగునీటి కష్టాలు తొలగిపోనున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పనులకు కొంత ఆటంకం ఏర్పడగా వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పనులను తిరిగి ప్రారంభించేందుకు కాంట్రాక్టర్లు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బిక్కేరు వాగులో చెక్ డ్యాంల నిర్మాణం పూర్తయితే ఆ గ్రామాలతో పాటు మరో 15 గ్రామాలకు కూడా ప్రయోజనం చేకూరి తమకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు ఎంతో మేలు జరుగుతుంది

గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి (జడ్పీటీసీ, మోత్కూర్)



తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారు. బిక్కేరు పై ఆధారపడి ఈ ప్రాంతంలో ఎంతో మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారు. బిక్కేరు ప్రాంతంలో భూగర్భ జలాల పెంపు కోసం ఎమ్మెల్యే ముందుచూపుతో చెక్ డ్యాంలు మంజూరు చేయించారు. వాటి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుంది. సాగునీరు అందడంతో పాటు వేసవిలో ప్రజలకు తాగునీటి కష్టాలు కూడా తీరనున్నాయి.

నియోజకవర్గ అభివృద్ధికి రూ.5402 కోట్లు

- నాడు కరువు కాటకాలు...నేడు గోదావరమ్మ పరుగులు
- ఐదేళ్లలో లక్షా 12వేల ఎకరాల్లో పెరిగిన వరిసాగు
- రూ. 5863 కోట్ల విలువైన ధాన్యం పండించిన రైతాంగం
- వలసలు బంద్... స్వగ్రామంలోనే చేతినిండా పనులు

నవ తెలంగాణ -నూతనకల్

తుంగతుర్తి నియోజకవర్గం ప్రధాన పట్టణాలకు జాతీయ రహదారులకు దూరంగా ఉండి ఒకప్పుడు ఎటువంటి నీటి వనరులు లేని కరువు పీడిత ప్రాంతంగా ఉండేది. గత పాలకుల కాలంలో మౌలిక సదుపాయాలకు నోచుకోని రాష్ట్రంలోనే నియోజకవర్గాలలో ఒకటిగా గుర్తించబడేది. దశాబ్దాల తరబడి ఎన్నికల జరుగుతున్న ప్రజా ప్రతినిధులు మారినప్పటికీ ప్రజల బతుకు మారలేదు. పైగా రాష్ట్రంలో ఎక్కడ జరగని కక్షపూరితమైన రక్తపాతం, హత్యలు, ఆస్తి నష్టం ఈ నియోజకవర్గంలోని ఎక్కువగా జరిగేది. ఏ గ్రామానికి వెళ్లిన ఊరుకు ముందు రోడ్డుకు ఇరువైపులా ఆయా రాజకీయ పార్టీల హత్యాకాండలకు ఆనవాళ్లుగా స్మారక స్థూపాలు దర్శన మిస్తుంటాయి. అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకురాలేని నేతలు ప్రజల మధ్య రాజకీయ చిచ్చు పెట్టడమే తప్ప జనానికి చేసింది ఏమీ లేదు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చి దిద్దేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులతో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారు. స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఘర్షణలు కొట్లాటకు తావివ్వకుండా నియోజకవర్గం అభివృద్ధి కోసం ఇప్పటి వరకూ రూ.5,402 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధిలో దూసుకెళు తున్నారు. ఇంటికి ఈ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా పనిచేస్తుండడంతో నేటి నియోజకవర్గ ప్రశాంతంగా ఉంది. 2014 ముందు ఈ నియోజకవర్గంలో రాష్ట్రంలోని అత్యధిక కరువు ప్రాంతం పాల్గొనుండి 2014 ముందు నుంచి 2017 వరకు నియోజకవర్గంలో 17,620 ఎకరాలలో వరి సాగు కాగా నేడు 1,12,210 ఎకరాలలలో వరిసాగవుతుందంటే నాటి నేటి పరిస్థితి ఏ స్థాయిలో మారిందో ప్రజలు అర్థం







చేసుకోవచ్చు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తొలి ఫలితం నియోజకవర్గం అదృష్టం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తుంటే మంత్రి జగదీశ్వర్ రెడ్డి తో కలిసి కాల్వల వెంట తిరిగి మరమ్మతులు చేయించడంతో గోదావరి జలాలు చివరి ఆయకట్టు వరకు సరఫరా అవుతున్నవి దాంతో వ్యవసాయం పండుగగా మారడమే కాకుండా ఎమ్మెల్యే కిషోర్ నేతత్వంలో అన్ని రంగాల అభివృద్ధి బాటలో పరుగులు పెడుతున్నాయి

దళితబంధు పైలట్ ప్రాజెక్టులో తిరుమలగిరికి చోటు

దళిత కుటుంబాల స్వాలంభనకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం చేపట్టగా పైలట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి మండలానికి చోటు దక్కడం కిషోర్ కృషికి నిదర్శనం. వెనుక బాటుకు గురి అయిన ఎస్సీ నియోజకవర్గం కావడంతో ఎమ్మెల్యే చొరవతో సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మండలంలో2,223 మందికి దళిత బంధు స్కీంకు ఎంపిక చేశారు. ఇందులో మునిసిపాలిటీ పరిధిలో 1,140 మంది ఉండగా మండలం పరిధిలో 1,083 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. వీరికి యూనిట్లు అందజేసేందుకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం 250 కోట్లు మంజూరు చేసింది. పేదరికంలో ఉన్న దళితులు దానికి స్వస్తి పలికి ఈ నిధులతో ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు వెళుతున్నారు.

ఎమ్మెల్యే గాదరి కిశోర్ కృషితోనే సాధ్యం
-జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి ,నూతనకల్

గత పాలకుల కాలంలో నియోజకవర్గంలో హత్యలు, గొడవలతో సతమతమయ్యేది. నియోజకవర్గం నుండి కిషోర్ కుమార్ శాసనసభ సభ్యుడు అయిన తర్వాత ప్రశాంత వాతావరణం నెలకొంది. అనేక అభివృద్ధి పనులు జరిగాయి సాగునీరు, తాగునీటితో పాటు రోడ్ల నిర్మాణం కూడా సీఎం కేసీఆర్ , మంత్రి కేటీఆర్ సహకారంతో శాసనసభ సభ్యుని ప్రత్యేక కృషితో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయి.



నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కిషోర్
పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న

శాసన సభ్యులుగా గాదరి కిషోర్ నియోజకవర్గానికి వచ్చినప్పటి నుండి ఈ ప్రాంతంలో ఎటువంటి గొడవలు కొట్లాటలకు తావు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు. రైతులకు సకాలంలో గోదావరి జలాలను అందించి అధిక పంట దిగుబడికి ఉపయోగపడుతున్నారు. రైతుబంధు పథకం కల్పతరువుగా మారింది. వ్యవసాయ పెట్టుబడి కోసం రైతులు ఎవరి వద్ద చేయి చాచ వద్దన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో ఎకరాకు 5000 చొప్పున ఏడాదికి 10,000 ఇస్తున్నారు. దీంతో రైతులు క్రమంగా అభివృద్ధి చెందుతున్నారు.



పురాతన ఆలయాలకు పూర్వవైభవం
బిక్కీ బుచ్చయ్యగౌడ్

సమైక్య పాలనలో నిరాదరణకు గురైన ఆలయాలు స్వరాష్ట్రంలో పూర్వవైభవం సంతరించుకుంటున్నాయి. రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన నూతనకల్ మండల పరిధిలోని మిరియాల గ్రామంలో సీతారామచంద్ర ఆలయ పునర్నిర్మాణ అభివృద్ధి పనులకు గాను రూ.16 లక్షలతో అభివృద్ధి చేశారు. కళ్యాణ మహోత్సవానికి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, శాసనసభ సభ్యుడు కిషోర్ కుమార్ సకుటుంబ సభ్యులను ఆహ్వానించి రెండవ భద్రాద్రిగా పిలువబడుతున్న సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవానికి మంత్రి పట్టు వస్త్రాలను అందించేవారు. అర్వపల్లి మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయం ఉమ్మడి జిల్లాలోనే అతి పెద్ద పురాతనమైంది. ఈ ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో పునర్నిర్మాణ కోసం శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ నాగారం మండలం స్వామి ఆలయ సమీపంలోని కోనేరును అభివృద్ధి పరిచేందుకు గాను రెండు లక్షలు కేటాయించారు. గతంలో కనీసం పట్టించుకోని చారిత్రాత్మక ఫణిగిరి బౌద్ధ క్షేత్రం ప్రహరి కాల్వల నిర్మాణానికి రూ.50 కేటాయించారు.



నియోజకవర్గంలో రూ.597.38 కోట్లతో రహదారుల పనులు

- శాసన సభ్యులు గాదరి కిషోర్ కృషితోనే సాధ్యం
- జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి

నవ తెలంగాణ -నూతనకల్

ఇటీవల తిమ్మాపురం నుంచి సంగెం మీదుగా నూతనకల్ వరకు, దంతాలపల్లి రోడ్డు నుంచి మిర్యాల వరకు సుమారు 17 గ్రామాలకు రోడ్డు నిర్మించి మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కిషోర్. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లను పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్ ప్రత్యేక దృష్టితో ఇప్పటివరకు రూ.597.38 కోట్లతో పూర్తి చేశారు. మిగిలిన 07 కోట్లతో జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం నుండి తుంగతుర్తి మండలం సంగెం మీదుగా నూతనకల్ మండల కేంద్రానికి 21.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి, మండల కేంద్రం నుండి మిరియాల గ్రామానికి నాలుగు కిలోమీటర్ల నిర్మాణానికి నాలుగు కోట్లు మంజూరు చేసి గ్రామాల రహదారుల అభివృద్ధికి బాసటగా నిలిచారు. పూర్తి అయితే సుమారు 17 గ్రామాలకు ప్రయోజనం పొందుతుంది. గత నెల జూన్ 28న తిరుమలగిరిలో జరిగిన ప్రగతి నివేదన సభలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చెయ్యగా మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీని నేడు నెరవేర్చి రహదారులను ప్రారంభించనున్నారు.



రహదారుల మంజూరు పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకుల కాలంలో నియోజకవర్గాన్ని పట్టించుకోని ప్రజాప్రతినిధులు వల్ల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగతుర్తి శాసనసభ సభ్యులు కృషితో నియోజకవర్గంలో దారులు, తాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ తో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు వస్తుండగా కాలేశ్వరంతో నియోజకవర్గం సస్యశ్యామలంగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ రహదారులు వస్తే అంతర్గత రహదారులు కేంద్రాలకు మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి రహదారులు వస్తాయని దీంతో రవాణా ఇబ్బంది పోతుందని ప్రజలు భావిస్తున్నారు.

త్వరలోనే పనులు పూర్తి

తాజాగా విడుదలైన జీవో ప్రకారం 1.2 కిలోమీటర్ల రహదారితో పాటు మరో రహదారి నిర్మాణానికి గాను ఏడు కోట్ల విడుదల అయ్యాయి. నిధుల నుండి నూతనకల్ 21.5 కిలోమీటర్లు రూ.32 కోట్లు మండల కేంద్రం నుండి మిర్యాలకు నాలుగు కిలోమీటర్లకు నాలుగు కోట్లు పనులకు త్వరలోనే టెండర్లు కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పి ఐదు నెలల లోపే పూర్తి చేస్తామని సభ్యులు హామీ ఇవ్వడం అభినందనీయం. తిమ్మాపురం కొమ్మాల కోడూరు సంఘం చిలపకుంట్ల నూతనకల్ మిర్యాల గ్రామాలు లబ్ధి పొందనున్నాయి.

నవతెలంగాణ















ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు













దశాబ్దాల కల.. ఈ కలల వారధి

- మూసీనదిపై రూ.18 కోట్లతో మానాయకుంట, గురజాల బ్రిడ్జి నిర్మాణం
- హైలెవల్ బ్రిడ్జి పూర్తితో నాలుగు జిల్లాలకు కనెక్టివిటి
- డబుల్ రోడ్డుకు అదనంగా రూ. 4 కోట్లు మంజూరు
- ప్రజల కల సాకారం చేసిన ఎమ్మెల్యే కిశోర్

నవతెలంగాణ-మోత్కూర్

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కలల వారధి మానాయకుంట -గురజాల బ్రిడ్జి పూర్తి కావడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండలం మానాయకుంట, నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం గురజాల గ్రామాల మధ్య ఉన్న మూసీనదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గెలుపొందడంతో ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టి సారించారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.18 కోట్లు మంజూరు చేయించారు. 2017 ఏప్రిల్ 19న మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డితో ఎమ్మెల్యే కిశోర్ కుమార్ శంకుస్థాపన చేయించి పనులు ప్రారంభించారు. మూసీ నదిలో తరచుగా రోజుల తరబడి నీటి ప్రవాహంతో పనులకు ఆటంకం కలగడం, కాంట్రాక్ట్ సంస్థ పనుల్లో కొంత జాప్యం చేసినప్పటికీ బ్రిడ్జి నిర్మాణం పూర్తయి రాకపోకలు ప్రారంభమయ్యాయి.

హైలెవల్ బ్రిడ్జి పూర్తితో నాలుగు జిల్లాలకు కనెక్టివిటి

మానాయకుంట గురజాల మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యం మెరుగు పడనుంది. బ్రిడ్జి నిర్మాణంతో నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట, జనగాం జిల్లాలతో పాటు మహబూబ్ బాద్ , తొర్రూర్ లకు కనెక్టివిటి పెరగడంతో పాటు ప్రజలకు ఎటు వేళ్లాలన్నా దూరం తగ్గి సమయం ఆదా కానుంది. బ్రిడ్జి నిర్మాణానికి ఇరువైపులా గురజాల నుంచి శాలిగౌరారం వరకు, మానాయకుంట నుంచి అడ్డగూడూరు మీదుగా మోత్కూరు, తిరుమలగిరి రోడ్డు వరకు డబుల్ బీటీ, సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే కిశోర్ కుమార్ అదనంగా మరో రూ.4 కోట్లు మంజూరు చేయించడంతో ఆ రోడ్డు పనులు కూడా చురుగ్గా జరుగుతున్నాయి. దీనికి తోడు సూర్యాపేట, నల్లగొండ జిల్లాల మీదుగా 365 జాతీయ రహదారి, హైదరాబాద్ అవుటర్ రింగ్‌రోడ్డు నుంచి యాదాద్రి జిల్లాలోని మోత్కూర్, అడ్డగూడూర్ మండలాల మీదుగా 930పి జాతీయ రహదారి వెళ తుండటంతో రవాణా కనెక్టివిటీ పెరిగి ప్రయాణం సాఫీగా సాగనుంది.





మానాయకుంట-గురజాల బ్రిడ్జి

పజల కల సాకారం చేసిన ఎమ్మెల్యే
శ్రీరాముల జ్యోతి అయోధ్య, జెడ్పీటీసీ, అడ్డగూడూర్



మానాయకుంట, గురజాల బ్రిడ్జి నిర్మాణం ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల. ప్రజలు ఎన్ని విన్నపాలు చేసినా, ఆందోళనలు చేసినా గత పాలకులు ఎవరు ఈ బ్రిడ్జి నిర్మాణం పై దృష్టి సారించలేదు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ గెలుపొందిన మొదటి టర్మ్ లోనే బ్రిడ్జి నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించి రూ 18 కోట్లు మంజూరు చేయించారు. బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయించి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేశారు.

మా గ్రామ రూపులేఖలే మారిపోయాయి
బోడ సుభద్రవెంకన్న, సర్పంచ్, మానాయకుంట



గురజాల మధ్య మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో మా గ్రామ రూపురేఖలే మారిపోయాయి. గతంలో మా గ్రామం నుంచి ఎటు వెళ్లాలన్నా సరైన రవాణా సదుపాయం లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. శాలిగౌరారం, నకిరేకల్, నల్లగొండ లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే చుట్టూ కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. బ్రిడ్జి పూర్తి కావడంతో మూడు, నాలుగు జిల్లాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడి రాకపోకలు సాగుతున్నాయి. రవాణా సౌకర్యం మెరుగుపడటంతో ఈ ప్రాంతం త్వరగా అభివృద్ధి చెందుతుంది.

మూసీనదిపై లిఫ్ట్ ఇరిగేషన్‌కు శ్రీకారం

- పొడిచేడు, దాచారం గ్రామాల్లో ప్రయోగాత్మకంగా అమలు
- రూ.4 కోట్ల అంచనా వ్యయంతో పనులకు సర్వే
- చెరువులు, కుంటలు నింపి సాగునీరు అందించాలని లక్ష్యం
- మూసీజలాల వినియోగంపై దృష్టి సారించిన ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

నవతెలంగాణ-మోత్కూరు

తుంగతుర్తి నియోజకవర్గంలో సాగునీటి కాల్వలు లేని మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు చిన్ననీటి వనరులను అభివృద్ధి చేసి సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. మోత్కూర్, అడ్డగూడూరు మండలాలను ఆనుకుని ఇరువైపులా బిక్కేరు వాగు, మూసీనది ప్రవహిస్తున్నాయి. నియోజకవర్గంలోని పలు మండలాలకు ఎస్సారెస్పీ ద్వారా గోదావరి జలాలు అందుతున్నాయి. తక్కువ ఖర్చుతో మూసీ జలాలు అందించవచ్చన్న ఆలోచనతో ఎమ్మెల్యే కిశోర్ కుమార్ మూసీ జలాల మళ్లింపుకు శ్రీకారం చుట్టారు. బోరు, బావులపై ఆధారపడి సాగు చేస్తున్న ఈ ప్రాంత రైతులు కూడా సాగునీటి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ పనులన్నీ సజావుగా పూర్తయితే సాగునీటి రంగంలో ఈ రెండు మండలాలకు మహర్దశ పట్టనుంది.

మూసీ జలాల మళ్లింపునకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్

మోత్కూర్, అడ్డగూడూరు మండలాలను ఆనుకుని ప్రవహిస్తున్న మూసీ జలాలను సాగునీటికి మళ్లించేందుకు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ కృషి చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే మూసీనదిపై తొలిసారిగా లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టడం విశేషం. దీంతో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు మూసీ జలాల మళ్లింపుకు మోత్కూరు మండలంలోని పొడిచేడు, దాచారం గ్రామాలను ప్రయోగాత్మకంగా ఎంచుకుని పనులు ప్రారంభించారు. లిఫ్ట్ ఇరిగేషన్ డీపీఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) కోసం ఖమ్మం జిల్లాకు చెందిన సర్వే ఏజెన్సీకి పనులు అప్పగించారు. దీంతో ఆ సర్వే ఏజెన్సీ టీం ఇటీవల ఆ రెండు గ్రామాల్లో, మూసీనదిలో రెండు రోజులు సర్వే చేశారు.

రూ.13 కోట్ల అంచనా వ్యయంతో...



రూ.13 కోట్ల అంచనా వ్యయంతో నీటి పారుదలశాఖ అధికారులు దాచారం, పొడిచేడు గ్రామాల్లో రెండు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు ప్రతిపాదనలు రూపొందించారు. నీటిపారుదలశాఖ సూర్యాపేట జిల్లా ఎస్ఈ పీవీఎస్.నాగేశ్వర్‌రావు పరిశీలన చేసి డీపీఆర్ రిపోర్ట్‌ను అడ్మినిస్ట్రేషన్, టెక్నికల్ విభాగానికి, నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ఫైల్ పంపారు. ఆయా గ్రామాల్లోనే మూసీనదిలో నీటిని ఎత్తిపోయడానికి ఇంటెల్ టెక్ పంప్ హౌస్, మోటార్లు, అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. దీని ద్వారా చెరువులు, కుంటలకు నీటిని మళ్లిస్తారు. ప్రస్తుతం పొడిచేడు, దాచారం గ్రామాల్లోని చెరువుల కింద సుమారు వెయ్యి ఎకరాల ఆయకట్టు సాగవుతుండగా, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా రైతులు భూములు కోల్పోయే అవకాశం లేనందున పనులు కూడా త్వరగా పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. మూసీనదిపై లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ సక్సెస్ అయితే మరిన్ని గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుంది. తక్కువ బడ్జెట్లో లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తవుతుండటం, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ప్రత్యేక దష్టి



సారించడంతో నిధులు కూడా త్వరగానే మంజూరవుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రెండు పంటలకు నీరందుతుంది
రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, ఎంపీపీ, మోత్కూర్



మూసీనది లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే రెండు పంటలకు నీరందుతుంది. ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలన్న దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ పని చేస్తున్నారు. కొన్నేళ్లుగా సాగునీటి కోసం రైతులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నందున ఈ పనులు పూర్తి చేస్తే రెండు పంటలకు శాశ్వతంగా సాగు నీరు అందుతుంది.

రైతులు భూములు కోల్పోయే అవకాశం ఉండదు
పొన్నెబోయిన రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మోత్కూర్



మూసీలో లిఫ్ట్ ఇరిగేషన్ కోసం అండర్ గ్రౌండ్ పైప్ లైన్ వేస్తుండటంతో రైతులు భూమి కోల్పోయే అవకాశం ఉండదు. రైతులు కూడా సుముఖంగా ఉండడంతో పనులు కూడా త్వరగా పూర్తి చేయవచ్చు. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే రైతుల సాగునీటి కల నెరవేరుతుంది.

c m y k

ఎమ్మెల్యే కిశోర్ చొరవతో సర్వతోముఖాభివృద్ధి

- దళితుల్లో ఆర్థిక పరిపుష్టి
- వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు
- సంక్షేమంలోనూ ముందు వరస
- గోదావరి జలాల రాకతో కరువు పరార్

నవతెలంగాణ-తిరుమలగిరి

తొమ్మిదేళ్లలో తిరుమలగిరి మండలం అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధి చెందింది. నాటి పరిస్థితులకు భిన్నంగా తెలంగాణ పాలనలో తిరుమలగిరి మండలం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఉచిత కరెంటు, ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి నీళ్ల పెట్టుబడులకు రైతుబంధు, రైతు వేదికలతో ప్రతి గుంటను సాగులోకి తీసుకురావడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కృషి ఫలించింది. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ఆయన వేసిన అడుగులు సత్ఫలితాలనిచ్చాయి.



వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు

గోదావరి జలాలు, సంక్షేమఫలాలు

2014 ముందు మండలంలో పదివేల ఎకరాలలో మాత్రమే అన్ని రకాల పంటలతో సాగు జరిగేది. ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం సాగు రంగంలో అద్భుత ఫలితాలు సాధించారు. మండలంలో 32వేల ఎకరాల సాగు భౌగోళిక విస్తీర్ణం కలిగి ఉంది. ప్రస్తుతం వరి 14,560 ఎకరాలు, పత్తి 8700 ఎకరాలు కందులు, పెసర్లు, మిర్చి కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్‌ఫామ్ తదితర పంటలన్నీ కలిపి 25,801 ఎకరాల్లో సాగు చేసుకునేలా తయారు చేశారు.

దళితబంధుతో ఆర్థిక పరిపుష్టి

దళితులు ఆర్థికంగా ఎదగాలని, వ్యాపారవేత్తలు కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో భాగంగా తిరుమలగిరి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 2,223 మంది దళితుల కుటుంబాలకు రూ.10లక్షల రూపాయల యూనిట్ల చొప్పున అందించి ఆర్థికంగా పరిపుష్టిని చేకూర్చారు. దీంతో తామంతా గాదరి వెంట ఉంటూ అడుగులో అడుగు వేస్తామని దళితులు భరోసానిస్తున్నారు.

సంక్షేమంలోనూ ముందు వరుసలో

మండలంలో 5387 మంది ఆసరా పింఛన్లు అందుకుంటున్నారు. 6,856 మందికి రైతు బంధు అందుతుంది. మిషన్ కాకతీయ పథకం కింద 54 చెరువులను, కుంటలను పునరుద్ధరించారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వెయ్యి మందికి పైగా లబ్ధి, 674 మంది గర్భిణులకు కేసీఆర్ కిట్లు, మిషన్ భగీరథ పథకం ద్వారా 54 గ్రామ ఆవాస తండాలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుంది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎంతోమందికి లబ్ధిచేకూరింది. నూతన సబ్‌స్టేషన్‌లు నిర్మించి నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నారు. జాతీయ రహదారులు నిర్మించారు. ఇలా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు 100శాతం అమలవుతుండగా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది. పార్టీలకు అతీతంగా గ్రామాలను, తండాలను అభివృద్ధి పరిచారు. చిన్నాచితక సమస్యలు ఉన్నా ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలు చూపుతున్నారు. ఇక త్వరలో ఎన్నికల రానుండడంతో స్పీడును పెంచిన ఎమ్మెల్యే మరింతగా ప్రజలకు చేరువవుతున్నారు.

తుంగతుర్తిలో మరోమారు గులాబీ జెండా ఎగరడం ఖాయం

- బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య

నవ తెలంగాణ -తిరుమలగిరి



తుంగతుర్తి రాజకీయాల్లో తీవ్ర మార్పులు తీసుకొచ్చి నియోజక వర్గాన్ని అందరికీ ఆదర్శంగా నిలుపు తున్న ఉద్యమ యువ కెరటం గాదరి కిషోర్ కుమార్ అని బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల కందుకూరి లక్ష్మయ్య అన్నారు. గతంలో తుంగతుర్తి హత్యా రాజకీయాలకు నిలయంగా మారిందని నేడు రాజకీయ చైతన్యానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. బీడు భూములుగా మారిన తుంగతుర్తి నియోజకవర్గ భూములను గత తొమ్మిదేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో కాలేశ్వరం జలాలను తీసుకొచ్చి బీడు భూములను పచ్చని భూములుగా మార్చిన ఘనత గాదరి కిషోర్ దక్కింది అన్నారు. నియోజకవర్గ రైతన్నల కన్నీళ్ళలో ఆనందాన్ని నింపుతున్న కిషోర్ అన్నను మూడోసారి గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన దళిత బంధు పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ తో ఒప్పించి తిరుమలగిరి మండలానికి తెచ్చి దళితుల కళ్ళలో ఆనందం నింపిన గొప్ప వ్యక్తి గాదరి కిషోర్ కుమార్ అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం అభివద్ధిలో దేశంలోనే ముందంజలో ఉందని అన్నారు రాష్ట్రంలో రైతన్నలు సంతోషంగా ఉన్నారన్నారు సీఎం కేసీఆర్ పాలన దక్షతతో వ్యవసాయ రంగం గొప్పగా అభివద్ధి చెందిందని తెలిపారు రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. 24 గంటల విద్యుత్ ఇవ్వడం, వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతుబంధు, సాగు నీటిని అందించడం వల్ల సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తున్నారాన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో గత తొమ్మిది ఏళ్లుగా ప్రజా రంజకపాల సాగిస్తూ 49,700 మందికి ఆసరా పథకం ద్వారా పింఛన్లు, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద 12,000 మందికి సాయం, 8745 మందికి కేసీఆర్ కిట్లు, 9 గురుకులాల ఏర్పాటు, 2000 కోట్లతో మూడు జాతీయ రహదారుల నిర్మాణం, 44 కోట్లతో తుంగతుర్తి లో వంద పడకల హాస్పిటల్, 133/11 రెండు సబ్ స్టేషన్లు 33/11 కేవీ 9 సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టారన్నారు.



తుంగతుర్తిలో అభివృద్ధి సమృద్ధి

- రూ.5402.67 కోట్ల నిధులతో తుంగతుర్తి అభివృద్ధి
- రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి


తుంగతుర్తి నియోజకవర్గంలో ఊహించని అభివృద్ధి జరిగింది.9 ఏండ్లకాలంలో రూ.5402.67 కోట్ల నిధులతో చేసిన పనులు దాన్ని నిరూపిస్తున్నాయని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. వరుస విజయాలు సాధించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసి ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారు. కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి గోదావరిజిల్లాలను ఎస్సారెస్పీ కాలువల ద్వారా వారించి బీడు భూములను చేయడంతో నియోజకవర్గ ప్రజలకు కల సహకార మైందన్నారు. దీంతో 2.25 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి ఆసరా పెన్షన్, దళితబంధుతో పాటు రహదారులు బ్రిడ్జిలను నిర్మించి వ్యాపార వాణిజ్య విద్య వైద్య పరంగా అవసరమైన మేరకు అభివృద్ధి జరిగిందన్నారు. తుంగతుర్తి మండలకేంద్రంలో 100 పడకల హాస్పిటల్‌తో తుంగతుర్తి ముఖచిత్రం మారిపోయిందన్నారు. గాదరి పనితీరుపై గ్రామాలలో ప్రశంసల జల్లు కురుస్తోంది.అభివృద్ధి స్థిరీకరణ కోసం ప్రజలు మళ్లీ గాదరిని కావాలనుకుంటున్నారు.

సామాజిక ఉద్యమాలకు ఊపిరి లూదిన గడ్డ సూర్యాపేట జిల్లా

- వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నుండి కమ్యూనిస్టులకు కంచుకోటలు
- కార్పొరేట్ రాజకీయాలను ఎదుర్కొంటూ ముందుకు

నవతెలంగాణ-నూతనకల్లు

'బండెనక బండికట్టి పదహారు బండ్లు కట్టి ఏబండ్ల వస్తవ్ కొడుకో నైజాము సర్కరోడా. .చుట్టుముట్టూ సూర్యాపేట నట్టనడుమ నల్లగొండ నువ్వు వెళ్లేదైద్రబాదు దాని పక్కన గోల్కొండ గోల్కొండ ఖిల్లా కిందా నీగోరి గడతం కొడుకో నైజాం సర్కరోడా'...అపి అంటూ భూమి,భుక్తి,విముక్తి కోసం సాగిన నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సూర్యాపేట జిల్లా ప్రథమం. వందలాది గ్రామాల్లో ఎందరో వీరులు పోరాటంలో పాల్గొన్నారు. వేలాది ఎకరాల భూములు పేదలకు పంచారు. ఆ స్ఫూర్తితో నాటి నుండి నేటి వరకు అనేక సామాజిక ఉద్యమాలకు ఊపిరి లూదిన గడ్డ సూర్యపేట జిల్లా. నేటి కార్పొరేట్ రాజకీయాలలోనూ మొక్కవోని ధైర్యంతో కమ్యూనిస్టులు ముందుకు సాగుతున్నారు.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కమ్యూనిస్టుల ఉద్యమ ప్రస్థానంపై నవతెలంగాణ ప్రత్యేక కథనం. వీర తెలంగాణ ఉద్యమ చరిత్రలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని అనేక గ్రామాలు ఘనచరిత్ర ఉంది. తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం మొదలుకొని హుజుర్‌నగర్ నియోజకవర్గం కష్ణపట్టె మండలం మల్లారెడ్డిగూడెం వరకు వందలాది గ్రామాల్లో 372 మంది సాయుధ పోరాటంలో అసువులు బాశారు. అక్టోబర్ 21 1951న పోరాట విరమణ అనంతరం,ఈ ప్రాంతమంతా కమ్యూనిస్టులతో నిండుకుంది.సార్వత్రికవత్రిక ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాలు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ పిడిఎఫ్ అభ్యర్థులు కాకలుతీరిన కమ్యూనిస్టు యోధులు విజయం సాధించారు. ఆనాటి నుండి క్రమక్రమంగా మారిన రాజకీయాలు 1964 కమ్యూనిస్టులు చీలిక అంతరం అనేకమంది యోధులు పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో మార్క్సిస్టు పార్టీ వైపు ఉన్నారు.భీమిరెడ్డి నరసింహారెడ్డి,మల్లు స్వరాజ్యం,అరిబండి లక్ష్మీనారాయణ, మేదరమెట్ల సీతారామయ్య, కొంజేటి నారాయణ,తొట్ల మలుసూర్,వర్దెల్లి బుచ్చిరాములు









వ ం టి వారు పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు. తుంగతుర్తి 1967లో నియోజకవర్గంగా ఏర్పడింది.మొదటి ఎమ్మెల్యేగా భీమిరెడ్డి నరసింహారెడ్డి,1983లో మల్లు స్వరాజ్యం సీపీఐ(ఎం) నుండి గెలుపొందారు. సూర్యాపేట నియోజకవర్గ నుండి 1962,1967లో రెండు దఫాలు తొట్ల మలుసూర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో 1952లో పిడిఎఫ్ అభ్యర్థి మగ్దుమ్ మొయినుద్దీన్ గెలిచారు. హైదరాబాద్ ప్రాంతంలో గెలవడంతో ఇక్కడ రాజీనామా చేశారు. వెంటనే వచ్చిన మధ్యంతర ఎన్నికల్లో జయసూర్య గెలుపొందారు. అనంతరం నియోజకవర్గాన్ని మిర్యాలగూడలో విలీనం చేశారు. అప్పటినుండి 1978,1985లో అర బండి లక్ష్మీనారాయణ,1994, 2004లో జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యేలుగా గెలిచి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. జూలకంటి రంగారెడ్డి కాలంలో కృష్ణాపరివాహక ప్రాంతంలో లిఫ్ట్ లనిర్మాణానికి శ్రీకారం చుట్టి నిర్మిస్తున్న లిఫ్ట్‌లకు స్ఫూర్తిదాతగా నిలిచారు. నియోజక వర్గంలో రాష్ట్రాల్లో చాలా పెద్దదైన హుజూర్ నగర్ ప్రాంతంలో అనేక పాఠశాలలు 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కృష్ణానది నుండి హుజూర్‌నగర్ కు మంచినీటి పథకం కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి దారి చూపారు. నేడు జరుగుతున్న అభివృద్ధికి సీపీఐ(ఎం) రోల్ మోడల్ అని చెప్పవచ్చు. కోదాడ నియోజకవర్గంలో వివిధ పార్టీల పొత్తులలో సీపీఐ(ఎం) సహకారంతో ఇతర పార్టీలవారు గెలవడంలో కీలక పాత్ర పోషించారు.నేటికీ మునగాల పరిణాల్లో పార్టీ బలంగా ఉంది. తెలంగాణ ఏర్పాటు అనంతరం ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తట్టుకుంటూ ఈ తొమ్మిదేళ్ల కాలంలో పార్టీ అనేక ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ, కార్పొరేట్ ,ధనరాజకీయాలను తట్టుకుంటూ ప్రజలతో మమేకమై ప్రజాసమస్యలపై పోరాడుతూ ముందుకు సాగుతుంది.

ప్రతిక్షణం..ప్రగతివైపు పయనం

- ఆరు దశాబ్దాల్లో జరగని అభివృద్ధి 9 ఏండ్లలోనే
- సంక్షేమానికి నియోజకవర్గంలో పెద్దపీట
- పండగలా మారిన వ్యవసాయం.. రైతుల్లో ఆనందం



నవతెలంగాణ-తిరుమలగిరి, తుంగతుర్తి

రాజకీయాల్లో ముప్పై ఏండ్లకోసారి పెను మార్పులు వస్తాయని రాజకీయ విశ్లేషకులు మేధావులు చెబుతూ ఉంటారు. ఊహించిన విధంగానే 2014లో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి కారణజన్ముడు గాదరి కిశోర్‌కుమార్ వచ్చి కొత్త మార్పుగా నిలిచారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని 9 ఏండ్లలో చేసి చూపించారు. నియోజకవర్గంలో కక్షలు.. జైలు.. బెయిలు, హత్యలు లేకుండా శాంతి సమతల వెలుగులు నింపారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి దిక్సూచిగా నిలిచారు. గత పాలకుల పాలన ఒక స్టైల్ అయితే గాదరి కిషోర్‌కుమార్ పాలన మరోరకంగా సాగుతుంది. ఆధునిక పరిజ్ఞానం, నేటితరం, యువతరంకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ ముందుకు సాగుతూ తుంగతుర్తి నియోజకవర్గంగా అభివృద్ధి ప్రదాతగా నిలిచారు. నియోజకవర్గ రూపురేఖలు మార్చారు.విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పాత, కొత్తతరం వారిని కలుపుకుపోతూ విమర్శలకు తావు లేకుండా శతాబ్ది ఎక్స్‌ప్రెస్ లాగా అభివృద్ధి పనులు చేస్తూ ముందుకెళ్తున్నారు. ఊహించినంత అభివృద్ధి చేసి చూపించారు. నిత్యం ప్రజల్లో ఒకరిగా ఉంటూ సమస్యలను ప్రత్యక్షంగా చూసి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేయించుతున్నారు. అభివృద్ధికి తుంగతుర్తిని చిరునామాగా మార్చారు.ఎమ్మెల్యే కిషోర్ అంటే చాలామంది యువతలో అభిమానం ఆత్మీయత, అనురాగం పెరిగిపోయింది. అభిమానులు వెలువలా తయారయ్యారు.ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు బడుగు, బలహీన వర్గాల ఆశయాలకు శ్వాసగా ప్రాణాలకు ఆయువుగా నిలుస్తున్నారు. గోదావరి నీళ్లను ఎస్సారెస్పీ కాలువల ద్వారా అందించుతున్నారు. బీడు భూములను సాగులోకి తీసుకువచ్చారు. రైతుల ముఖాలలో ఆనందం వెల్లి విరుస్తుంది. నియోజకవర్గాన్ని ధాన్య కాణాచిగా తయారు చేశారు. ఎటు చూసినా పచ్చని చేలతో కలకలలాడుతుంది .వ్యవసాయాన్ని పండుగలా తయారు చేశారు. రైతాంగం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు, నియోజకవర్గ గులాబీమయంగా మారిపోయింది,.ఏ నోట విన్న గాదరి మాటలు వినపడుతున్నాయి. దళితబంధు ఇప్పించి దళితుల జీవితంలో వెలుగులు నింపారు. కంటి వెలుగు పథకం ద్వారా ప్రజల కళ్ళలోని కనుపాప అయినారు. కేసీఆర్ కిట్టు, ఆసరా పింఛన్లు పెంచి వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పరిచారు. బ్రిడ్జిలు నిర్మించారు. నీటి నిలువలు పెంపు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం అందిస్తూ రైతుబంధు, రైతు బీమా ఇస్తూ రైతాంగానికి బంధువు అయ్యారు. నియోజకవర్గంలో నాటికి నీటికి ఎంతో మార్పు తీసుకువచ్చి అభివృద్ధి ప్రదాతగా నిలిచారు. నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీ ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేశారు. నియోజకవర్గాన్నే దాన్య బండాగారంగా తయారుచేసి రైతురాజ్యం తీసుకొచ్చారు. మంచితనంలో మించిన నాయకులు అని ప్రశంసలు అందుకుంటున్నారు. నియోజకవర్గంలో సుపరిపాలన అందిస్తూ ప్రతి అడుగు జనం కోసం, ప్రతిక్షణం ప్రగతి కోసం పరితపిస్తూ పనిచేస్తున్న ప్రజా సేవకులుగా నిలిచిపోయారు.











ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అభివృద్ధి పనుల దృశ్యాలు





తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- నూతన కార్యాలయం కోసం రూ.5 కోట్లు
- రూ.3 కోట్లతో ఆడిటోరియం
- రూ.2 కోట్లతో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్
- పెద్దచెరువు సుందరీకరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి గురించి నిధుల కేటాయింపు చేయడం కోసం 15 వార్డులలో వార్డుకు లక్ష రూపాయల చొప్పున మొరం పోయడం, వార్డులలో సీసీ రోడ్ల కోసం రూ.3 కోట్లు మంజూరు చేశారు. రూ.5 కోట్లతో మున్సిపాలిటీ నూతన కార్యాలయం, రూ.3 కోట్లతో మల్టీపర్పస్ ఆడిటోరియం, రూ.2 కోట్లతో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మించడం, మున్సిపాలిటీ కేంద్రంలోని పెద్దచెరువు సుందరీకరణ కోసం నిధులు కేటాయింపునకు ప్రతిపాదన చేశారు.అదేవిధంగా వివిధ వార్డులలో సీసీరోడ్లు, డ్రయినేజీలు, విద్యుత్‌స్తంభాలు, అంగన్‌వాడీ సెంటర్లకు శాశ్వతభవనాలు, డంపింగ్‌యార్డు కోసం స్థలసేకరణ ఇలా అభివృద్ధి పథకాలతో ముందుకెళ్తూ ప్రజల సమస్యలు తీరుస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామన్నారు.

అభివృద్ధి ప్రదాత గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి



గత పాలకుల నిర్లక్ష్యంతో జాజిరెడ్డిగూడెం మండలం అభివృద్ధికి నోచుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే గాదరి కిశక్షర్‌కుమార్ నిధులు తెచ్చి మండలంలో అభివృద్ధి పనులు చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిదేండ్లపాలనలో జాజిరెడ్డిగూడెం మండలం నందు అర్వపల్లి మీదుగా రెండు జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టారు. నకిరేకల్, తానంచర్ల, సూర్యాపేట-జనగాం రెండు హైవేలను నిర్మించారు. అలాగే అర్వపల్లిలో రెండు జాతీయ రహదారులు కలిసే కూడలిలో వై జంక్షన్ నిర్మాణం చేపట్టారు. దీంతో ఈ ప్రాంతం రాకపోకలు పెరిగి కొంత అభివృద్ధికి చెందింది. అలాగే తిమ్మాపురం నుంచి సంగెం వరకు మొత్తం 14 గ్రామాలను కలుపుతూ రూ.36.07 కోట్లతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. అలాగే జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మినర్సింహ్మస్వామి దేవాలయ పునర్ నిర్మాణానికి సీఎం కేసీఆర్‌తో తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ తన సొంత ఖర్చులతో రూ.1.20కోట్లతో ఆలయంలో రాజగోపుర నిర్మాణం, ధ్వజ స్థంభ నిర్మాణం చేయించారు. రూ.6కోట్లు మంజూరు చేయించి దేవాలయ పునర్‌నిర్మాణ పనులు చేయిస్తున్నారు. అలాగే తిమ్మాపురంలో పశువైద్యశాల భవన నిర్మాణం చేపట్టారు. తిమ్మాపురం నుంచి సంగెం వరకు రోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజురయ్యాయి. అలాగే బొల్లంపల్లి స్టేజీ నుంచి పర్సాయపల్లి వరకు ఉన్న పంచాయతీ రాజ్‌రోడ్డును ఆర్అండ్‌బి లోకి మార్చి రోడ్డు బీటికి న్యిధులు మంజూరు చేశారు. అలాగే గతంలో ఈ ప్రాంతంలో సాగునీరు లేక బీడు భూములుగా మారాయి. గత మూడేళ్లుగా ఈ ప్రాంతానికి కాళేశ్వరం జలాలు రావడంతో రెండు పంటలకు నీరంది ఈ ప్రాంత భూమూలు సశ్యస్యమాలంగా మారి, మండలంలో 15,961 ఎకరాలు సాగులోకి వచ్చాయి. మండలంలో దళితబంధు నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయించడంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాయి. మండలంలోని 13 పాఠశాలలకు మన ఊరు మనబడికి రూ.35.95 కోట్లతో కార్పొరేషన్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేయాలనే లక్ష్యంతోనే మన ఊరు మన బడి పనులు చేపట్టారు. అలాగే తిమ్మాపురం, అర్వపల్లిలో రెండు రైతువేదికల నిర్మానం చేపట్టారు. అలాగే వివిధ గ్రామాల్లో అంగన్‌వాడీలు, ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం జరుగుతుంది.

అభివృద్ధికి చిరునామా కిషోర్ అన్న

- నియోజకవర్గానికి వరం కాళేశ్వరం
- సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి

నవతెలంగాణ- తుంగతుర్తి



ఆంధ్రావలస పాలకుల నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా వేలకోట్ల రూపాయల అభివృద్ధితో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపడానికి నిరంతరం కృషి చేస్తున్న విద్యార్థి ఉద్యమ నాయకుడు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. ఏడు దశాబ్దాల ఉమ్మడి రాష్ట్ర పాలనలో ధ్వంసమైన తెలంగాణను తిరిగి కేవలం 9 సంవత్సరాలలోనే అపురూపంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ ది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం తుంగతుర్తి నియోజకవర్గం బీడు భూములతో ,హత్య రాజకీయాలతో, రక్తపుటేరులు ప్రవహిస్తూ ఉండే దన్నారు. నియోజకవర్గ ప్రజలు నీటి వసతి లేక పంటలు పండించలేని దీనస్థితిలో, కోర్టు కేసుల చుట్టూ తిరగలేక వలస వెళ్లేవారు. నేడు హరితహారం, పెన్షన్లు, కల్యా ణలక్ష్మీ, షాదీ ముబారక్ ,మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్టు,దళిత బంధు, బీసీబంధు, గృహలక్ష్మి లాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి రాష్ట్రం అభివృద్ధి పథంలో దేశానికి దిక్సూచిగా నిలిచిందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గ రైతులకు రెండు పంటలకు నీరందుతుందనేది అందరికీ తెలిసిందే. పల్లెల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పల్లెప్రగతి కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా విశేషమైన గుర్తింపు తీసుకువచ్చారు. మండలపరిధిలోని గానుగుబండ గ్రామానికి రెండుసార్లు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు, జిల్లా స్థాయిలో సామాజిక న్యాయంగా సురక్షిత గ్రామం అనే కేటగిరిలో ప్రధమ స్థానంలో ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారానికి ఎంపికైనట్టు తెలిపారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న యువ ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో తండాలకు మహర్దశ

- అభివృద్ధి పథంలో తండాలు
- రావులపల్లి ఎక్స్‌రోడ్ తండా సర్పంచ్ గుగులోతు వెంకన్న

నవతెలంగాణ-తుంగతుర్తి



తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధికి బాటలు వేసిన ఘనుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్‌రోడ్ తండా సర్పంచ్ గుగులోత్ వెంకన్న అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం గ్రామాలకు దూరంగా కనీస వసతులు కరెంటు, రవాణా సౌకర్యాలు కూడా లేని దీన స్థితిలో తండాలు ఉండేవన్నారు.సరైన వసతులు లేక నాడు విద్య వైద్యం కూడా సరిగా అందేది కాదని తెలిపారు.నేడు కేసీఆర్ పాలనలో అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో సకల సౌకర్యాలతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు.ప్రతి తండాకు గ్రామపంచాయతీ భవనం, ప్రతి గల్లీకి సీసీరోడ్ల ఏర్పాటు, మిషన్ భగీరథ ద్వారా మంచి నీటిసరఫరా చేపడుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం నేడు తండాల పరిస్థితి పూర్తిగా మారిందని పేర్కొన్నారు.కిశోరన్న పాలనలో ప్రతితండా అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందన్నారు.

తుంగతుర్తిలో ప్రజారంజక పాలన

- రైతులకు వరం రైతుబంధు
- వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్ట్
- తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గంలో దాదాపుగా 9 ఏండ్లకాలంలో రూ.6500 కోట్లకు పైగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనస్సులో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్నారని తిరుమలగిరి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ అన్నారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కార్యకర్తలను నాయకులను ఆదుకుంటూ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయడంతో బీఆర్ఎస్ మహావృక్షం లాగా మారి వృక్షం కింద లక్షలాదిమంది సుఖ జీవనం సాగించేలాగా తయారు చేశారన్నారు.9 ఏండ్లపాలనలో నియోజకవర్గంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, గ్రామాలు,తండాల రూపురేఖలు మార్చారని తెలిపారు. బీడు, పోరంబోకు, బంచరాయి భూములకు గోదావరి నీళ్లు అందించి సస్యశ్యామలం చేసి లక్ష ఎకరాలను సాగులోకి తీసుకొచ్చారన్నారు.లితుంగతుర్తి ప్రాంతానికి వరప్రదాయని కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలరాకతో నియోజకవర్గంలో 225,438 ఎకరాల భూమి సాగులోకి వచ్చిందన్నారు.వ్యవసాయరంగంలో పెరిగిపోతున్న సంక్షోభాన్ని నివారించేందుకు అప్పుల ఊబిలో రైతులను కాపాడేందుకు తీవ్రంగా ఆలోచించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రైతుబంధు పథకాన్ని రూపొందించారని తెలిపారు.పేద మధ్యతరగతి రైతులకు సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం నియోజకవర్గంలో దాదాపుగా 93,300 మంది రైతులకు రైతుబంధు అందుతుందన్నారు.భూమి మోయలేని పంట దిగుబడి ఇచ్చే విధంగా కృషిచేసి పండిన పంటలను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయించారని, మార్కెట్లు విస్తరించి వ్యాపారం వృద్ధి చేశారని ప్రభుత్వ పథకాలను పేదలందరికీ అందిస్తున్నారని పేర్కొన్నారు.తిరుమలగిరి మున్సిపాలిటీలో రూ.5కోట్లతో మున్సిపాలిటీ నూతన కార్యాలయం, రూ.3కోట్లతో మల్టీపర్పస్ ఆడిటోరియం,రూ.2 కోట్లతో వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వ నిధులు కేటాయించి. మున్సిపల్ అభివృద్ధికి కృషి చేశారన్నారు. తిరుమలగిరి మండలానికి దళితబంధు పథకం తీసుకవచ్చి రూ.250 కోట్లతో 2223 మంది దళిత లబ్దిదారులకు ప్రతి కుటుంబానికి 10 లక్షల యూనిట్ల చొప్పున లబ్ది చేకూర్చి దళితులు ఆర్థికంగా స్థిరపడి వ్యాపారాలు చేసుకునే విధంగా దోహదపడారన్నారు.సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో కొత్త మండలాల రూపకల్పన, కొత్త గ్రామపంచాయతీలు తండా గ్రామ పంచాయతీల రూపకల్పన చేసి గ్రామ పంచాయతీలకు, తండాలకు నిధులు కేటాయించి సమృద్ధి పాలన కొనసాగిస్తూ ప్రజలందరిలో ఉంటూ నియోజకవర్గం లో ఎటువంటి సమస్యలున్న వెంటనే స్పందించి పార్టీలకతీతంగా ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారన్నారు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో పార్టీలకతీతంగా ప్రజలతో మమేకమవుతూ కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.

ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల గడువు పెంపు

పెద్దవూర : పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపులో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో చేరడానికి నిర్వహించే 2024-25 విద్యా సవత్సరానికి గాను ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే తేదీని ఈ నెల 30 తేదివరకు పొడగించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి చదువు తున్న ప్రభుత్వ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువు తున్న విద్యార్థులందరు అర్హులే అని తెలిపారు. 01.05.2012 నుంచి 31.07.2014మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. అప్లై చేయు విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, విద్యార్థి ఫొటో, ఆధార్ కార్డు, విద్యార్థి, మరియు తండ్రి సంతకం, తప్పని సరిగా ఉండాలన్నారు. దరఖాస్తులను https://navodaya.gov.in, https:cbseitms.roil.gov.in/nvs/ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

నవతెలంగాణ-కేతెపల్లి

బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యపడుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో 2.74కోట్ల వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి, కేతేపల్లి జాతీయ రహదారి నుండి కాసనగూడు గ్రామానికి 1.17 కోట్లతో, గుడివాడ నుంచి బొప్పారం గ్రామానికి 1.44కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అంచలంచలుగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి జడ్పిటిసి బొప్పని స్వర్ణలత,సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గిరిజనుల సమగ్రాభివృద్ధికి కృషి

•రాష్ట్ర విద్యుత్ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలోని గిరిజనుల సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆలిండియా బంజారా సేవా సంఘం ప్రతినిధులు తనను కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.బంజారాట్రస్టు భవన్ నిర్మాణానికి సహకరించాలని, సీసీరోడ్డు ఏర్పాటు చేయాలని ప్రతినిధులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.త్వరలో జిల్లా కేంద్రంలో గిరిజనులతో సమావేశం నిర్వహించి స్థల సేకరణ నిర్వహించి గిరిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసంపూర్తిగా ఉన్న బంజారా ట్రస్టుభవన్ నిర్మాణంతో పాటు సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ధరావత్ బాబునాయక్, ప్రధాన కార్యదర్శి వాంకుడోతు వెంకన్ననాయక్,టీజీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతీలాల్‌నాయక్, సంఘం ప్రతినిధులు డాక్టర్ విద్యాసాగర్, వస్రాం నాయక్, మకట్లాల్, చంద్రు నాయక్, భీమా నాయక్, గుగులోతు కారామ్ నాయక్, రెడ్యానాయక్, లింగానాయక్,బంగారమ్మ, రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దశల వారి పోరాటానికి సిద్ధం కండి

•సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాలు పెంచి, ఇతర సౌకర్యాల కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం దొడ్డి కొమురయ్య భవన్‌లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా మార్చి 1 నుండి 3 వరకు మూడు రోజులపాటు సమ్మె, జూన్ నెలలో జీపు జాత, కలెక్టరేట్ల ముట్టడి పాదయాత్రల ద్వారా అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. ఆగస్టు 5న రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించి నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని ఉద్యోగులు నిర్ణయించగా రాష్ట్రంలో ఇతర సంఘాల ను కలుపుకొని సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆగస్టు 18న ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారన్నారు. ఆ సమావేశంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్‌కు ఆరు లక్షలు, ఆయాకు మూడు లక్షలు, కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని కోరగా ప్రభుత్వం తరఫున టీచర్‌కు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని, ముఖ్యమంత్రితో చర్చించి వేతనాలు పెంచుతామని మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చుతామని హామీ ఇచ్చారని వీటితోపాటు అంగన్వాడీ ఉద్యోగులు ఎవరైనా చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, ఆన్లైన్ ఒకటే యాప్ ఉంచుతామని, మట్టి ఖర్చుల కింద 20,000 ఇస్తామని మే నెలలో ఎండాకాలం సెలవులు మానిటరీ మెటీరియల్స్ నాలుగు సప్లై చేస్తామని మంత్రి తెలిపారు. ప్రకటించిన రిటైర్మెంట్ బెనిఫిట్ తగ్గించి టీచర్‌కు లక్ష, ఆయాకు 50 వేలు మాత్రమే ఇస్తామనడం సరికాదని అన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్స్ 22 కోరికలపత్రాన్ని మంత్రి కి ఇవ్వగా కేవలం ఐదు కోరికలు మాత్రమే ఒప్పుకొని సర్క్యులర్ జారీ చేశారని, వేతనాలు, పిఆర్సి, టిఎ, డిఎల బకాయిల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించని యెడల దశలవారీగా ఆందోళన చేపట్టి సమ్మెకు కూడా వెనుకాడేది లేదన్నారు. ప్రభుత్వం మరొకసారి పునరాలోచన చేసి ముందుకు రావాలని వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడి శెట్టి నాగమణి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి బి. పార్వతి, జిల్లా ఆఫీస్ బేరర్స్ మన్నెమ్మ ,మంజుల, రత్నమ్మ, ప్రమీల, రాధాబాయి, చంద్రమ్మ, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన రైల్వే అండర్‌పాస్ రోడ్డు నిర్మాణ పనులు

•ఇబ్బందులకు గురవుతున్న ఆలేరు పట్టణ ప్రజలు, వాహనదారులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైల్వే గేట్ అండర్‌పాస్ నిర్మాణ పనులు ఏ సమయాన ప్రారంభించారో, కానీ నామమాత్రంగా నడుస్తున్న పనుల కారణంగా వాహనదారులు, పట్టణ ప్రజలు గోస వర్ణనాతీతం.ఆలేరు పట్టణంలోని పోచమ్మ గుడి నుండి రంగనాయకుల వీధి సమీపం వరకు మెయిన్ రోడ్డు పూర్తిగా తవ్వి పనులు వదిలేయడంతో ప్రాంతమంతా ప్రమాదకరంగా మారింది.పాదచారులు, ద్విచక్ర వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ఆ ప్రాంతం గుండా వెళ్లాల్సి వస్తుంది.ఒక వైపు రోడ్డు,డ్రయినేజీ పగులగొట్టి సలక చుట్టి వదిలివేయడంతో ప్రజలు అక్కడినుండి నడవాలంటేనే జంకుతున్నారు.పనులు సజావుగా జరగక నిలిపివేయడంతో పట్టణంలోని ఇరువైపులా, అటువైపు ప్రజలు, ఇటువైపు ప్రజలు అరిగోస పడుతున్నారు.ఐదేండ్ల నుండి ఆలేరు నియోజకవర్గ కేంద్రం మున్సిపాలిటీలో అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే అండర్‌పాస్ అప్రోచ్ రోడ్డు నిర్మాణపనులు సమస్య వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, పట్టణంలోని పలు పార్టీలు, పలు కుల సంఘాలు, వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేశాయి. రెండుసార్లు నిరాహార దీక్ష ,ఒకసారి శిరోమండలం, ఇంకోసారి వంటావార్పు, ఆఖరిసారిగా నాలుగు నెలల కింద 50 రోజులుగా రిలే నిరాహార దీక్ష కార్యక్రమం పట్టణ ప్రజలు నిర్వహించారు. 100 రోజులలో పూర్తి చేస్తామన్న అండర్పాస్ పనులు నవ్విపోదురు గాక నాకేమిటి అన్నట్టు వెక్కిరిస్తుంది. ఎక్కడ చూసినా శిథిలాలు అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ కారణంగా కనీసం మనసులు కూడా నడవరాకుండా ప్రాంతమంతా చెల్లాచెదుర అయింది. నిర్మాణ పనులు ఎప్పుడూ పూర్తవుతుందో ఏమిటో స్థానిక ప్రజాప్రతినిధులకే తెలియకుండా పోయింది.నాలుగు నెలల కిందరోడ్డు పనులు మొదలుపెట్టినా ఇంతవరకు అండర్పాస్ నిర్మాణానికి కావాల్సిన సామగ్రి అక్కడ కనిపించడం లేదు.భూనిర్వాసితులకు డబ్బులు ఇంకా చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేసి, ప్రజలకు దారి సౌకర్యవంతంగా మార్చాలని పట్టణ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.నిలిచిపోయిన పనుల కారణంగా, పట్టణంలోని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతంలోకి వెళ్లాలంటే, కిలోమీటర్లు తిరగాల్సి వస్తుందంటున్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత వెంటనే కలగజేసుకొని పనులు జరిగేలా చూడాలని కోరుతున్నారు.

'సహకార సంఘంలో అక్రమాలను అరికట్టాలి'

నవతెలంగాణ-నిడమనూరు



నిడమనూరు మండలంలోని వెనిగండ్ల సహకార సంఘంలో జరిగే అక్రమాలను అరికట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సొసైటీలోని ఉద్యోగులు తమ ఇష్టాను రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని డ్యూటీలకు సరిగా హాజరు కావడం లేదని, సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైతులకు అందుబాటులో ఉండటం లేదన్నారు. సొసైటీలో ఎవరికి తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా రైతుల ఒడ్ల డబ్బులు డ్రా చేసి యూరియా కొనుగోలు చేసి ఇస్తాను సారంగా అధిక ధరలకు అమ్ముకుంటున్నారని వారన్నారు. తిరిగి బ్యాంకు లో ఆ డబ్బు జమ చేయకుండా సొసైటీ ఉద్యోగులు కిందిస్థాయి సిబ్బంది అధికార పార్టీకి చెందిన బంధువులు, అనుచరులు కావడంతో సొసైటీ నిధులు తమ సొంతమనేట్లు వ్యక్తిగత అవసరాలకు వాడుకొని తమకు ఎదురు లేదు అన్నట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతులకు క్రాప్ లోన్‌లు మంజూరు చేస్తామని చెప్పి రుణాలను పెంచి ఇస్తామని చెప్పి రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అధిక వడ్డీలు వసూలు చేసి ఖాతాలో జమ చేయడం లేదని, గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ, తిరిగి వారిని ఉద్యోగంలో కొనసాగించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సొసైటీలో రైతులకు డైరెక్టర్లకు ఎవరికి తెలియకుండా సీఈవోలు, సిబ్బంది, ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, వారిని విచారించి చర్యలు తీసుకోవాలని వారు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, ముత్యాల కేశవులు, వింజమూరు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పండ్లబండ్ల వ్యాపారులకు ఉచితంగా రూ.లక్ష రుణమివ్వాలి

•సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలో ఉన్న వందలాది పండ్ల వ్యాపారులకు లక్ష రూపాయల ఉచిత రుణం మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పోలగాని పద్మ అధ్యక్షతన జరిగిన పండ్లబండ్ల వ్యాపారుల సంఘం పట్టణ మహాసభలో ఆయన మాట్లాడారు. పండ్ల బండ్ల చిరు వ్యాపారులు ఉదయం నుండి రాత్రి 8 గంటలకు నిలబడి ఎండకు, వానకు తడిసి వ్యాపారం రోజంతా చేస్తే వచ్చే రూ.400 కుటుంబం గడిచే పరిస్థితి లేదన్నారు.షాపు యజమానులు, పోలీసులు పెట్టే ఇబ్బందులు అనేకం ఉన్నాయని విమర్శించారు.తోపుడు బండ్లు ఉచితం గా ఇవ్వాలని, పండ్లు అమ్మే అడ్డాలు కేటాయించాలని,పోలీసుల వేధింపులు ఆపాలని కోరారు. పండ్ల బండ్ల ముందు ట్రాక్టర్ల లో,ఆటోలో పండ్లు పెట్టి అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.వారికి ఇంటి స్థలం, గృహ లక్ష్మీ పథకం అమలు చేయాలని,అర్హులైన వారికి ఆసరా పింఛన్ పథకం అమలు చేయాలని, డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు శీలం శ్రీనివాస్, శ్రామిక మహిళా కన్వీనర్ యాక లక్ష్మీ, కాశీమ్, సురేశ్, పాపమ్మ, పెంట్ నాయక్ ,భాగ్యమ్మ ,రఫీ, తదితరులు పాల్గొన్నారు.అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ తీశారు.



నమ్మకమే పెట్టుబడిగా శ్రీ రాఖీ ఇన్‌ఫ్రా

•జెడ్పీ మాజీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆలేరురూరల్

నమ్మకంతో శ్రీరాఖీ ఇన్‌ఫ్రాలో భూమిపై పెట్టుబడి పెడితే తప్పకుండా అది అవసరంలో ఆదుకుంటుందని జెడ్పీ మాజీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం జాతీయ రహదారి వెంబడి ఉన్న శ్రీ రాఖీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారి గ్రీన్ రిడ్జ్ వెంచర్‌ను సుప్రీంకోర్టు అడ్వకేట్ హబీబ్ సుల్తాన్‌అలీతో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈసందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ శ్రీ రాఖీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎక్కడ వెంచర్ ఏర్పాటు చేసినా అది పెట్టుబడిదారులకు లాభదాయకంగా ఉండేలా ఉంటుందని చెప్పారు. లొకాలిటి ప్రైమ్ లొకేషన్స్‌లో ఏర్పాటు చేసి కస్టమర్ల మన్ననలు పొందిన సంస్థ శ్రీరాఖీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అని వివరించారు.అటువంటి సంస్థ నూతనంగా హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై రోడ్ ఫేస్‌లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో నేడు ప్రారంభించడం సంతోషదాయకమన్నారు.ఈ సందర్భంగా శ్రీ రాఖీ ఇన్ఫ్రా డెవలపర్ వారు గ్రీన్ రిడ్జ్ వెంచర్ ప్రారంభోత్సవానికి వచ్చిన కస్టమర్లకు, మార్కెటింగ్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ రాఖీఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ క్లాస్ ఫెసిలిటీలతో డీటీసీపీ అనుమతి ద్వారా రేరా అప్రూవల్ అయిన శ్రీరాఖీ ఇన్‌ఫ్రా వెంచర్ గ్రీన్‌రిడ్జ్ అని కస్టమర్ల శ్రేయస్సు, అభివృద్ధి, లాభదాయకం కలిగేలా సంస్థ పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రాఖీ ఇన్ఫ్రా డెవలపర్స్ వారి గ్రీన్ రిడ్జ్ వెంచర్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్‌రెడ్డి,సంస్థ ఏజెంట్లు,సిబ్బంది కస్టమర్లు పాల్గొన్నారు.

రాజ్యాధికారసాధనే లక్ష్యంగా ఉద్యమిస్తాం

నవతెలంగాణ-చివ్వెంల

రాజ్యాధికారసాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఢిల్లీలో ఎర్రకోటపై, తెలంగాణలో గోల్కొండ కోట పై వికలాంగులడే జాతీయ జెండా ఎగురవేసే రోజులు వచ్చేంతవరకు వికలాంగుల రాజ్యాధికార సాధన పోరాటం కొనసాగుతుందని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. ఆదివారం ఆ సమితి ఐదో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దురాజ్‌పల్లిలో ఏర్పాటుచేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు.ఆ సంఘం నాయకులతో కలిసి మొక్కలు నాటారు. పలువురు నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపియాదవ్,రాష్ట్ర నాయకులు గుణగంటి వెంకటేశ్వర్లుగౌడ్, జిల్లా సీనియర్ నాయకులు మున్న మధుయాదవ్, జిల్లా సీనియర్ నాయకులు గుర్రంనరేష్‌రెడ్డి, పేర్ల సోమయ్యయాదవ్,పల్స జానయ్యగౌడ్, జిల్లా యువజన నాయకులు ధరావత్‌రవీంద్రనాయక్, సింగిరెడ్డిపాలెం పెద్దరాములు, సింగిరెడ్డిపాలెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డీఈవో అసత్య ప్రకటనను ఖండిస్తున్నాం

•డీఈఓపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా విద్యాశాఖలో ఎలాంటి మౌఖిక డిప్యూటేషన్లు లేవని అందరూ తమ, తమ సొంత పాఠశాలలకు వెళ్లి పనిచేస్తున్నారని డీఈఓ చేసిన అసత్య ప్రకటనను ఖండిస్తున్నామని టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖలో డిప్యూటేషన్లు లేవని అసత్య ప్రకటన చేశారు. దీనిని టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మౌఖిక ఆదేశంతో అక్రమంగా డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న వారి వివరాలను వెల్లడించారు. వై. నాగవాణి ఎస్.జీ.టి. యు.పి.ఎస్. ఐలాపురం, మిర్యాలగూడ మండలం ఆ పాఠశాలలో వారి అవసరం ఉన్నప్పటికీ స్వంత అవసరాల కోసం ఎంపీపీఎస్ తిరుమలగిరి, తిరుమలగిరి సాగర్ మండలంనకు వెళ్ళినారు. నుస్రత్ ఎల్‌పీహెచ్ నెర్మట, చండూరు మండలం నుండి జెడ్పీహెచ్ఎస్ వింజమూరు, చింతపల్లి మండలానికి వెళ్లారు. కళ్యాణి ఎంపీపీఎస్ రాగడప, త్రిపురారం మండలం నుండి ఎంపీయూపీఎస్ కుక్కడం, మాడ్గులపల్లి మండలానికి వెళుతున్నారు. శంషుభేగం, ఎస్‌జీటీ త్రిపురారం మండలం నుండి జెడ్పీహెచ్ఎస్ పజ్జూరునకు వెళుతున్నారు. హజ్ర, ఎస్‌జీటీ. ఎంపీయూపీఎస్ గట్లమల్లేపల్లి, నాంపల్లి మండలం నుండి ఎంపీపీఎస్ వేములపల్లికి వెళుతున్నారు. కే.రామక్రిష్ణ. ఎస్‌జీటీ ఎంపీపీఎస్ గోల్లగూడెం, చండూరు మండలానికి సర్దుబాటు చేసినప్పటికి నల్లగొండ మండలానికి వెళుతున్నారు. శకుంతల ఎల్‌పీహెచ్, ఎంపీయూపీఎస్ మొసంగి, గుర్రంపూడ్ మండలం నుండి గవర్నమెంట్ మోడల్ స్కూల్ ఫైలాన్ కాలనీ నాగార్జున సాగర్‌కి వెళుతున్నారు. బాలు, ఎస్ఏ సోషల్, జెడ్పీహెచ్ఎస్, కామేపల్లి, గుండ్లపల్లి మండలం నుండి జెడ్పీహెచ్ఎస్ మేళ్ళదుప్పలపల్లికి వెళుతున్నారు. వీరి అవసరం జెడ్పీహెచ్ఎస్ కామేపల్లిలో ఉన్నది. జీ. ధనమ్మ ఎస్ఎ సోషల్, జెడ్పీహెచ్ఎస్ జి.యడవల్లి నుండి జెడ్పీహెచ్ఎస్ కురంపల్లి, కనగల్లు మండలంకు డీఈఓ ఆర్డర్ ఇచ్చినప్పటికీ ఉత్తర్వులు ధిక్కరించి జెడ్పీహెచ్ఎస్ కంచనపల్లి, నల్లగొండ మండలానికి వెళుతున్నారు. కేదరేశ్వరాచారి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్. ముదిమాణిక్యం, మండలం అడవిదేవులపల్లి, జెడ్పీహెచ్ఎస్ కందుకూరు, గుండ్లపల్లి మండలానికి వెళుతున్నారు. ఆయా మండలాల ఎంఈవోలు జిల్లా డీఈఓ మౌఖిక ఆదేశాల ప్రకారమే వీరు డిప్యూటేషన్లపై పని చేస్తున్నారని తెలిపారు. అయినప్పటికి బాధ్యతాయుతమైన జిల్లా అధికారి పదవిలో ఉన్న డీఈవో బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ పైఅధికారులకు, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరైనది కాదు. కావున వెంటనే అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేసి బాధ్యులైన డీఈఓ పై కఠిన చర్యలు తీసుకొని జిల్లా విద్యాశాఖ అబాసు పాలు కాకుండా చూడాలని కోరారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీని నిలబెట్టుకోవాలి

•ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికల్లో భాగంగా చండూరులో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారని, మునుగోడు ఉప ఎన్నికల్లో కూడా అదే విషయాన్ని చెప్పి ఎన్నికల్లో గెలిచారని, ఇప్పటి వరకు చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీని నిలబెట్టుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వనం రాజు హెచ్చరించారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు ప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం దశలవారీగా ఉ ద్యమాలు నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రిని అడ్డుకొని ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు జైలు జీవితం సైతం గడిపారన్నారు స్వయంగా ముఖ్యమంత్రే డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారని విమర్శించారు. వందలాది మంది విద్యార్థులు చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలోని ప్రయివేట్ డిగ్రీ కళాశాలలకు విద్యనభ్యసించేందుకు వస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పే విధంగా విద్యార్థులను చైతన్యవంతం చేసి, విద్యార్థి చైతన్య పాదయాత్రలు, ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, జిల్లా సహాయకార్యదర్శి చింతల శివ, మండల నాయకులు దాసరి ప్రకాశ్, రుద్రగోని మధు, జోగు విక్రమ్, శివ పాల్గొన్నారు.

దేవరకొండ ఖిల్లా దుర్గం పాట ఆవిష్కరణ

దేవరకొండ : నల్లగొండ జిల్లా దేవరకొండ ఖిల్లా దుర్గం విశిష్టతను ప్రపంచవ్యాప్తంగా తెలిసే విధంగా ఖిల్లాపై రచించిన పాటను ఆదివారం మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మెన్ వడిత్య దేవేందర్‌నాయక్ ఆవిష్కరించారు. బొడ్డుపల్లి భీష్మాచారి ఆధ్వర్యంలో గుంటోజు వెంకటాచారి రచించారు. వెలమరాజుల చారిత్రక పరిపాలనకు అద్దం పట్టే విధంగా నిర్మితమై ఉన్న ఖిల్లా దుర్గం ప్రాచుర్యం మరింత పెంపొందడం కోసం పాట రచన చేసినట్లు తెలిపారు. పాట ద్వారా మరింత మందికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుండిమల్ల రమేష్, గడ్డం హరిత, మైనం ప్రవీణ్, వాసవి దేవాలయ అధ్యక్షుడు వాస వెంకటేశ్వర్లు, కోశాధికారి సుబ్బారావు, సముద్రాల వేణు, రామాచారి, శ్రీనివాస్‌చారి, లెండాల శ్రీనివాస్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని మాంద్ర గ్రామం నుండి 4వ వార్డు మెంబర్ మేడి శంకర్, యాదవ సంఘం అధ్యక్షుడు దొండ నర్సింహ యాదవ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఇంజమూరి రామలింగం, కాంగ్రెస్ గ్రామశాఖ ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల యాదయ్య, బీజేవైఎం గ్రామశాఖ అధ్యక్షులు గురిజ శ్రీకాంత్, బీజేపీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మేడి నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి రవి, నూనె శంకర్, ఇతర పార్టీల నుండి 50 మంది కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఉద్యమకారులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనే విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. ఆదివారం హైద్రాబాద్‌లోని ఇందిరా గాంధీ వద్ద జరిగిన రాష్ట మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు గుర్తింపు లేకపోవడం బాధాకరం అన్నారు. అన్ని వర్గాలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి ఉద్యమకారులకు న్యాయం చేయకపోవడం సరైంది కాదన్నారు. ఉద్యమకారులందరికీ పెన్షన్ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మర్రిగూడ

దేశవ్యాప్తంగా గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో రైతు సంఘం మండల నాయకులు నీలకంఠ రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రైతాంగం ప్రత్యేకించి ఉత్తర భారత రైతులు ప్రాణాలొడ్డి సాగించిన ఆందోళనలతో దిగివచ్చిన భారత ప్రధానమంత్రి రైతులకు క్షమాపణలు చెప్పి ఒప్పుకున్న డిమాండ్లను నేటికీ అమలు కాకపోవడంతో దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగంలో ఆందోళన వాతావరణం నెలకొందన్నారు. పరస్పర విమర్శల తర్వాత కిసాన్ ఆందోళన దశ దిశ గురించి కొన్ని సలహాలను చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 40 కి పైగా రైతు చట్టాలు రద్దుచేసి, కేవలం నాలుగు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీని రైతులకు భారం కాకుండా వడ్డీతో సహా మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వివిధ గ్రామాలకు ఇచ్చిన హామీలు నేటికీ ఒక్కటి కూడా పూర్తి



చేయలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు, కాగు వెంకటయ్య, నరసింహ, సొప్పరి హనుమంతు, మంజుల, పోలేపల్లి రాములు, నక్క నరసింహ, రాములు, పోలే అంజమ్మ, పద్మ, జిల్లా అమృత, కలకొండ సుజాత, చెల్లం పెద్ద లక్ష్మమ్మ చిన్న లక్ష్మమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం తనిఖీ

నవతెలంగాణ-నల్లగొండ

కొత్తగా ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, జాబితాను సరి చూసుకోవడం వంటివి చేపట్టేందుకు ఆగస్టు 26, 27 తేదీలతో పాటు వచ్చే నెల సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు, ముఖ్యంగా ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని, 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రత్యేక ప్రచార రోజులలో భాగంగా ఆదివారం అయన నల్గొండ పట్టణం లో డిఈఓ కార్యాలయం లో 61,63 నంబర్ పోలింగ్ కేంద్రాలు,డైట్ కళాశాల లో ఏర్పాటు చేసిన 75,76, 78,81 పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 26 ,27 తో పాటు ,సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమ రోజులుగా నిర్వహించడం జరుగుతున్నదని, ఈ నాలుగు రోజుల్లో ఆయా పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు వారి పోలింగ్ కేంద్రాలలోనే ఉంటూ ఎవరైనా 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునేటట్లయితే వారికి ఫారం -6 ఇవ్వడం, అదేవిధంగా చిరునామా మార్పు, చనిపోయిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల పేర్ల తొలగింపు వంటివి



చేపడుతున్నట్టు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల తనిఖీ సందర్భంగా కొత్త ఓటర్ గా నమోదు చేసుకునేందుకు వచ్చిన పారాలు, చనిపోయిన ఓటర్ల వివరాలు, వికలాంగులు, డుప్లికెట్ ఓటర్, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. 18 నుండి 25 సంవత్సరాల వయసు పూర్తయి నప్పటికీ ఇంకా ఓటరుగా నమోదు చేసుకోకుండా ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న ఫారాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని, ఇలాంటి వాటిని జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వితంతువులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి

దాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

వితంతువులకు వెంటనే మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు భర్త చనిపోతే ఆ కుటుంబం వీధిన పడుతుందని, తల్లిదండ్రులు, పిల్లలు వీధిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం ఆసరా పెన్షన్ అయినా ఆదుకుంటుందనుకుంటే మంజూరు చేయడంలో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వృద్యాప, వికలాంగుల పెన్షన్ మాదిరిగానే వితంతు పెన్షన్ను పరిగణలోకి తీసుకోవడం సరైనది కాదన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే వితంతువులకు పెన్షన్ మంజూరు అయితే ఆ కుటుంబానికి ఎంతో అసర ఉంటుందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న వితంతు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి నుంచి దరఖాస్తు చేసుకున్న వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేశ్,శంకర్

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో హాలియలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ 44 నల్లగొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, శంకర్ పిలుపునిచ్చారు. పోస్టర్లను ఆదివారం హాలియాలోని సుందరయ్యభవనంలో వారు ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాలపై చర్చించి భవిష్యత్‌లో ఈ ప్రభుత్వాలపై ఉద్యమాల కార్యచరణను ఈ మహాసభలలో రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ మహాసభలలో నూతన నాయకత్వంతో సమరశీల



పోరాటాలకు సన్నద్ధం చేయడానికి ఈ 44వ నల్లగొండ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, నవీన్, చందు, బ్రహ్మం, హరీష్, సాయి, పవన్ కళ్యాణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

జిమ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ



జిమ్స్ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని 12వార్డులో జిమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిమ్స్‌తో దేహదారుఢ్యాని పెంపొందిస్తాయన్నారు. వ్యాయామం ద్వార ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ రహత్ అలీ, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, కౌన్సిలర్ ముడవత్ జయప్రకాష్ నారాయణ, పొన్నబోయిన సైదులు, ఇలియాస్, టీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బొడ్డు గోపాల్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, తౌఫిక్ ఖాద్రీ, ఇలియస్ పటేల్, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, జమిర్ తదితరులు పాల్గొన్నారు.

జానయ్యయాదవ్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

నవతెలంగాణ-చండూరు



డీసీఎంఎస్ చైర్మన్ వట్టి జానయ్య యాదవ్‌పై కక్ష్య పూరితంగా పెట్టిన అక్రమ కేసులనును ఎత్తి వేయాలని యాదవ సంఘం చండూరు మండల అధ్యక్షుడు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టటాన్ని యాదవ సంఘాల తరపున తీవ్రంగా ఖండించారు. జానయ్య యాదవకు బీసీ,ఎస్టీ,ఎస్సిలల్లో ఉన్న ఆదరణను చూసి ఓటమి భయంతోనే కేసులు పెట్టిస్తున్నారని అన్నారు. దీనిని యాదవ సోదరులందరూ తీవ్రంగా ఖండిస్తున్నాం అని, ఈ కేసులన్నిటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని ఎడల సూర్యాపేట నియోజకవర్గానికి యాదవ సోదరులు అందరూ వచ్చి మంత్రి జగదీశ్‌రెడ్డి ఓటమికి ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చండూరు మండల యాదవ సంఘం ఉపాధ్యక్షుడు చొప్పరి రాజు యాదవ్, చొప్పరి లింగయ్య, గుండాల మహేష్, శ్రీశైలం, మనోహర్, చొప్పరి యాదయ్య తదితరులు పాల్గోన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం

నవతెలంగాణ-నకిరేకల్



కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీ పేదలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చేవెళ్లలో నిర్వహించిన ప్రజాగర్జన సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ద్వారా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలను సాకారం నిజం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకోవడంపై నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ తరుపున హర్షం వక్తం చేస్తున్నామన్నారు. డిక్లరేషన్‌లో భాగంగా ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్లు కేటాయించి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అమలు చేసి నిరుద్యోగ యవత అభ్యున్నతికి తోడ్పాటునందించబోతున్నామని చెప్పారు. అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్టీ, ఎస్సీ లకు చెందిన ప్రతి కుటుంబానికి రూ.12లక్షలు చేస్తూ, దళిత వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడం గొప్పవిషయమన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మీ పేరుతో మరోమోసానికి తెరలేపుతున్నారని ఆరోపించారు. దళిత బంధు పథకం పేరుతో కేసీఆర్ ప్రభుత్వం భారీ మోసానికి తెరలేపిందని, ఆ పథకం అధికారం పార్టీ నాయకులకే బంధువు అయ్యిందని విమర్శించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సుంకరబోయిన నర్సింహ యాదవ్, రాష్ట్ర నాయకులు చామల శ్రీనివాస్, సీనియర్ నాయకులు జటంగి రామనర్సయ్య, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, సాల్వేర్ అశోక్, జమీరుద్దీన్, పల్‌రెడ్డి ఉపేందర్‌రెడ్డి, శంకర్, దుడుకు లక్ష్మీనారాయణ, తొడుసు సైదులు, కొండ అంజమ్మ, సురిగి జ్యోతి, ఆవుల వేణు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ హామీల కరపత్రం పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని పాలెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీ కార్యక్రమాన్ని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చింత పున్నయ్య, నాయకులు కోరే రామకృష్ణ, మాచర్ల శేఖర్, కల్లేపల్లి ఇస్తారి, కల్లేపల్లి వెంకన్న గోవర్ధన్, బందెల యాదగిరి, భాగ్యరాజు, కర్నాటి రామచంద్ర, నాగేళ్ల లింగయ్య, కందుకూరి తేజ, చింతమల్ల శివ తదితరులు పాల్గొన్నారు.



ఓటు వజ్రాయుధం..

- అడిషనల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రత్యక్ష ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) పాటిల్ హేమంత కేశవ్ పేర్కొన్నారు. ఆదివారం ప్రత్యేక ఓటర్ నమోదు రోజు సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 141, 142,143, 147 పోలింగ్ స్టేషన్ లను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ స్టేషన్ 144, 145, 146, 148 లను సందర్శించి ఫారం 6, 8 ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే విషయాన్ని స్థానిక బూత్ లెవల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామా, వయసు సవరణ చేసుకోవడానికి కూడా ఫారం 8 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్నదో తెలుసుకొని, తప్పొప్పులు పరిశీలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ బీ.పద్మ, గిర్దవర్ తరుణ్, రెవెన్యూ సిబ్బంది, శివ బీఎల్ఓలు లొడంగి లక్ష్మి, విజయ, భాగ్యమ్మ వేముల లక్ష్మి, ప్రజ్ఞాపురం ఉమా తదితరులు పాల్గొన్నారు.



కార్మికులపై వేధింపులు మానుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

గ్రామపంచాయతీ కార్మికులపై అధికారులు వేధింపులు మానుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై నూతన జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కాంగ్రెస్, తెలుగుదేశం, బిఆర్ఎస్ పార్టీలు అధికారంలో పర్మనెంట్ చేస్తారని సంవత్సరాల పాటు పనిచేస్తున్న పర్మినెంట్ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామాలలో రాజకీయ నాయకుల అధికారుల వేధింపులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఆరూరి సాంబయ్య, నాతి వెంకట్రామయ్య, యూనియన్ నాయకులు మహంకాళి బాలమ్మ, వలిగొండ లింగయ్య, ఆరూరి మల్లేశం, మహంకాళి మల్లమ్మ, గణేష్, యాదయ్య, శంకరయ్య, రమణ, మల్లయ్య, జంగమ్మ స్వరూప, లలిత, స్వప్న, రాములు తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

'డీసీఎంఎస్ చైర్మెన్‌పై పీడీయాక్ట్ నమోదు చేయాలి'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీసీ, ఎస్సీ, ఎస్టీ భూములను కబ్జా చేసిన అనేక అక్రమాలకు పాల్పడిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎం ఎస్ చైర్మెన్ ఒట్టే జానయ్యపై పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

పెంచిన వేతనం చెల్లించాలి

- పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలి
- పోలే సత్యనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన గౌరవ వేతనం ప్రకటించిన నాటి నుంచి ఏరియస్‌తో సహా కలిపి చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నల్లగొండ జిల్లా విస్తృత సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే.కరీమున్నీసా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి 2022 మార్చి 15న అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం 2000 పెంచుతున్నట్లు ప్రకటించి 15 నెలల తర్వాత మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ అధికారి కరుణశ్రీ జులై నెల నుంచి గౌరవ వేతనం ఇస్తున్నట్లు, పెండింగ్ వేతనాలు ఇస్తున్నట్లు ప్రకటించారు. కానీ ప్రకటనలు పేపర్ వరకే పరిమితమయ్యాయని, కార్మికులు బిల్లులు రాక అర్థాకలతో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గౌరవ వేతనం ఏరియర్స్ తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, పెంచిన గౌరవ వేతనం కోసం సెప్టెంబర్ నాలుగున అన్ని మండల కేంద్రాలలో కార్మికులు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించాలని, అప్పటికి బిల్లులు, గౌరవ వేతనం, ఏరియాస్‌తో సహా కలిపి చెల్లించకపోతే సెప్టెంబర్ 13వ తేదీన చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి కూడా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భీమ గాని గణేష్, వరికుప్పల ముత్యాలు, జెరిపోతుల ధనుంజయ గౌడ్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు రాజ్యలక్ష్మి, సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు, మారేపాక లక్ష్మమ్మ, ఇండ్ల రేణుక, బుల్లెద్దు నీలమ్మ, అనుముల అలివేలు, బీరెల్లి రమణ, గంజి ధనమ్మ, గంజి కృష్ణయ్య, బొజ్జ అలివేలు, పందుల ముత్తమ్మ, జాకటి లక్ష్మమ్మ, తంగిరాల శంకరమ్మ, మల్లమ్మ, కళావతి, ముత్యాలని, యాదమ్మ, బొల్లు పార్వతమ్మ, సుక్క సైదమ్మ, మరియమ్మ, గోవర్ధనమ్మ, శోభారాణి, సువర్ణ, భారతమ్మ, సైదమ్మ కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి

సైదానాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలని, జాతీయ విద్యా విధానం రద్దుకై పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ మండల మహాసభ నిర్వహించారు. అధ్యక్షుడు మనీ నాయక్ జెండా ఆవిష్కరించి మహాసభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చి తొమ్మిదిన్నర ఏండ్లు గడుస్తున్న కూడా ప్రతి పేద విద్యార్థికి విద్య అందించడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ 5,177 వేల కోట్ల రూపాయలు బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థులను పై విద్యకు దూరం చేస్తున్నారన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసి, స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలు కస్తూర్బా గాంధీ పాఠశాలలు సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచి ప్రతి విద్యార్థికి నెలకు 4500 రూపాయల చొప్పున రోజువారి భోజనం అందించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ మండల నూతన కమిటీ 11 మందితో ఎన్నిక చేశారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మనీ, వంశీని ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సమ్మద్, వినయ్, ఆనంద్, తరుణ్, సంతోష్, రవి, శీను పాల్గొన్నారు.

పేదలకు అండగా డీఎల్ఎఫ్

- సేవాకార్యక్రమాల్లో యువకిశోరం
- ఆపదలో ఆదుకుంటున్న సంస్థ
- నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా : లవలేష్

నవతెలంగాణ-మునుగోడు

నిరుపేద కుటుంబంలో పుట్టామని నిరుత్సాహపడకుండా పట్టుదలతో ప్రయత్నం చేసినప్పుడు తమ ఎదుగుదలను ఆపేందుకు ఎవరు ఎన్ని కుట్రలు చేసినా





సమాజంలో మనకంటూ ఓ స్థానాన్ని నిలుపుకోవచ్చు అని నిరూపించాడు యాదాద్రి జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన ఓ యువకుడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన దాసరి లవలేష్ చిన్న వయసు లోనే ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని వ్యాపారాల వైపు అడుగులు వేశారు. హైదరాబాదులో తమ తోటి స్నేహితులతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారంను ప్రారంభించారు. తమకు ఉన్న వాక్చాతుర్యంతో పాటు తెలివితేటలను పెట్టుబడిగా పెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు . వచ్చిన ఆదాయంలో కొంత ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అందించాలనే లక్ష్యంతో గత నాలుగు సంవత్సరాల క్రితం దాసరి లవలేష్ ఫౌండేషన్ (డి.ఎల్.ఎఫ్) స్థాపించి పేదలను ఆదుకుంటున్నారు. తాను రాజకీయాల్లో ఉంటే సేవా కార్యక్రమాలు మరింత పెంచి పేదలకు మరింత సాయం చేయొచ్చు అనే ఉద్దేశంతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు.

ఉప ఎన్నికలలో మునుగోడు నియోజకవర్గంలో ఉన్న తమ అభిమానులతో కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరి మంత్రి వద్ద తమకంటూ ఒక ప్రత్యేక స్థానమును సంపాదించుకున్నారు .


ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన డీఎల్ఎఫ్...

చిన్న వయసు నుండి ఆర్థిక ఇబ్బందులను అనుభవించిన ఆయన పట్టుదలతో స్వయంశక్తితో ఎదిగాడు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడి ఎక్కడ ఆపద ఉన్నది అని తెలిసిన వెంటనే తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న డిఎల్ఎఫ్ వ్యవస్థాపకులు దాసరి లవలేష్ జన్మదిన వేడుకల సందర్భంగా పలు అనాథాశ్రమలలో అన్నదానాలతోపాటు నిత్యవసర వస్తువులు, దుస్తులను అందజేస్తూ ఎంతోమంది పేద ప్రజల మన్ననలు పొందుతున్నాడు.

డిఎల్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన ఆర్థిక సహాయాల వివరాలు...

నారాయణపురం మండలంలోని చిల్లాపురం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు షార్ట్ సర్క్యూట్ కు గురైన దుబ్బాక జగన్ కు పదివేల ఆర్థిక సహాయం అందించారు. నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చెరుకుపల్లి ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నారాయణపురం మండలంలోని జనగాం గ్రామానికి చెందిన భాగ్యమ్మ కూతురు వివాహానికి పుస్తె మెట్టలను అందజేశారు .నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చుక్క కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందగా పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి ఐదువేల ఆర్థిక సహాయం అందించారు .

సేవ చేయాలనే లక్ష్యంతోనే డిఎల్ఎఫ్ ఫౌండేషన్ స్థాపించాను : దాసరి లవలేష్




ఆపదలో ఉన్న కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండేందుకే డిఎల్ఎఫ్ ఫౌండేషన్ స్థాపించాను. ఇప్పటికి ఎంతో మందికి విద్య , వైద్య సమస్యలు వచ్చినప్పుడు వాళ్లకు అండగా ఉండి ఆర్థిక సహాయాన్ని అందించినప్పుడు వాళ్లకు మనపై గౌరవం పెరుగుతుంది. నిరుపేద కుటుంబంలోని యువకులు విద్య ఉద్యోగ అవకాశాలతో పాటు రాజకీయ రంగాలలో కూడా రాణించాలి . నిరుపేద కుటుంబంలో విద్య వైద్య సమస్యలు వచ్చినప్పుడు నిరుత్సాహపడకుండా పట్టుదలతో కృషి చేసినప్పుడే విజయాలు సాధిస్తాం.

శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకలకు ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 31న శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదినం (రాఖీ పౌర్ణమి) వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, ఉషారాణి దంపతులకు ఆదివారం తిరుమలగిరిలోని వారి నివాసంలో కమిటీ సభ్యులు ఆహ్వానపత్రిక అందజేశారు.ఆహ్వానపత్రిక అందజేసిన వారిలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశంగుప్తా, బ్రాహ్మాండ్లపల్లి మురళీధర్, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాష్‌రావు, బెలిదే అశోక్, అన్నదాన నిర్వాహకులు కొత్త మల్లికార్జున్, కమిటీ సభ్యులు బోనగిరి విజయకుమార్, గోపారపురాజు, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
సూర్యాపేట
11
సోమవారం 28 ఆగస్టు 2023

గద్దర్ మృతి పట్ల పలువురి సంతాపం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రజా కళాకారుడు గద్దర్ అకాల మరణానికి చింతిస్తూ పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో సోమవారం కళాకారులు సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ పేద తాడిత పీడిత ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి గద్దర్ పాటల ద్వారా చేసిన కృషిని కొనియాడారు.ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన రాసిన పాటల ద్వారా చరిత్రలో నిలిచిపోతారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారుడు దొంతగానిసత్యనారాయణ,ధర్మోరి వెంకటేశ్వర్లు, గొట్టెముక్కుల రాంబాబు, దూళిపాలరామకృష్ణప్రసాద్, కొట్టుబాబు, గొట్టెంబోయిన వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్,దామోదరచార్యులు, ఆకుల రాము,గోవింద్, కె.వీరబాబు, జాన్‌సైదా, అన్నమ్మ,భద్రాచలం,అలువాల రవి పాల్గొన్నారు.



రక్తదానం చేయడం అభినందనీయం

• ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్ జన్మదినం సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన ఏర్పాటైన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటూ సమాజాన్ని చైతన్య పరచడమే కాక సమాజసేవలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులను ఏకతాటిపై నడిపిస్తూ వృత్తి గౌరవాన్ని పెంచుతూ సమాజ శ్రేయస్సు కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న అంజన్ గౌడ్‌ను వారు అభినందించారు. ఈ సందర్భంగా సిటీ హాస్పటల్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో అంజన్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు.ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు ఫ్రూట్స్ బ్రెడ్లు పంపిణీ చేశారు. మదర్ తెరిసా యూత్, శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ ప్రకాష్, టిడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఒజ్జా వీరయ్య, హరి కిషన్, కొత్తపల్లి సురేష్,వంగవీటి శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, వెంకట్ నారాయణ, పిడమర్తి గాంధి మతంగి సురేష్, కోట రాంబాబు, సైదులు, నాగరాజు, సురేష్, శ్రీకాంత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలు దోచినా క్రిమినల్ కేసు లేనట్టేనా?

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని రావులపల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు పొదుపు చేసుకున్న శ్రీనిధిలో వీబీకే,సీసీ సుమారు 20 లక్షల రూపాయలు మాయం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.గ్రామంలోని 36 మంది మహిళా సంఘాల సభ్యుల వద్ద తీసుకుంటున్న సుమారు 20 లక్షల డబ్బులను శ్రీనిధి అకౌంట్‌లో జమ చేయకపోగా అవినీతి ముసుగులో వారికి మాత్రం ఇచ్చినట్లు సంతకాలు చేస్తూ బుక్కు కీపర్ సీసీలు చలామణి అవుతున్నారు.ఈ తతంగం మొత్తం జిల్లా అధికారులకు తెలుపగా వారు మాత్రం గ్రామానికి వచ్చి విచారణ జరిపారు. గతంలో కూడా పలుమార్లు సీసీ పై ఆరోపణలు వచ్చినా అధికారులు పట్టించుకున్న దాఖలాల్లేవు.సీసీపై జిల్లా అధికారులు ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారనే విషయం అర్థం కావడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.వెంటనే అవినీతికి పాల్పడిన వీబీకే, సీసీపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.



రూ.లక్ష విరాళం అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని అన్నారం గ్రామ చర్చి కమిటీ సభ్యులు చర్చి నిర్మాణం కోసం అడిగిన వెంటనే ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదివారం రూ.లక్ష విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తితో ఉంటే మంచి పనులు చేయాలనే ఆలోచనలు వస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా అడిగిన వెంటనే విరాళం అందజేసిన ఎమ్మెల్యేకు చర్చి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడారి దాసు,బల్లెం ప్రవీణ్, నవీన్,సత్యానందం, ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని ప్రశ్నిస్తే కేసులు వేధింపులు తప్పవా?

నవతెలంగాణ-తుంగతుర్తి

మంత్రిని ప్రశ్నించిన డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్‌పై కేసులు పెడుతూ వేధింపులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని యాదవ సంఘం మండల మండల కన్వీనర్ వీరబోయిన రమేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.కొంతకాలంగా మంత్రి అనుచరుడిగా ఉన్న వ్యక్తిపై ఇంతకాలం ఎందుకు కేసులు పెట్టించలేదని? ఇప్పుడు ఒకేసారి ఎస్పీతో కలిసి 30 మందితో కేసులు పెట్టించడంలో ఉద్దేశమేంటని ప్రశ్నించారు.ఇప్పటికైనా మంత్రి కక్షపూరితమైన చర్యలను మానుకోవాలని లేదంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

గద్దర్‌కు నివాళులర్పించిన జీపీకార్మికులు

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రజాయుద్ధనావ గద్దర్‌కు గ్రామపంచాయతీ కార్మికులు ఘనంగా నివాళు లర్పించారు.గద్దర్ మృతికి సంతాపం ప్రకటించారు.అనంతరం జీపీ కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్‌రసమియా, అధ్యక్షుడు ఇంటిరవి,మైసయ్య, దావీదు,కొత్తపల్లిదాసు, ఆలేటి కాశయ్య, కందుకూరి నాగమణి, గురువారెడ్డి, సామేలు,వీరస్వామి, రూపావత్ భిక్షంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరం

నవతెలంగాణ-నాగారం

తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ అనురాధ అన్నారు.సోమవారం మండలపరిధిలోని బంగ్లా గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ టీచర్లు పిల్లలతో కలిసి ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుమిత్ర,సునీల, ఉషాదేవి, లక్ష్మీ, హరిత, అంగన్‌వాడీ ఆయాలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ పండుగలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

గ్రామీణ పండుగలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అంజలీపురం, లకారం, శ్రీనివాసాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామీణ పండుగలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో గ్రామ దేవతలకు పండుగ చేయడం తెలంగాణ సంస్కృతిలో ఒక భాగం అన్నారు. గ్రామీణ ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ నిర్వహించే పండుగల్లో గ్రామ ప్రజలంతా ఐక్యంగా నిర్వహించుకోవాలన్నారు. ఆయా కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, లకారం, శ్రీనివాసాపురం సర్పంచ్‌లు సౌజన్య నరేష్, పత్తిపాటి రమ్యానాగరాజు, లకారం మాజీ సర్పంచ్ శానంపూడి గురుపాదం, మాజీ ఎంపీపీ లక్ష్మీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వృత్తిదారులకు పెద్దపీట వేసిన సీఎంకేసీఆర్

• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తొమ్మిదేండ్లుగా అన్ని రంగాల అభివృద్ధితో పాటు వృత్తిదారులకు పెద్దపీట వేసి అండగా నిలుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక ఇంటిగ్రేటెడ్ మోడ్రన్ మార్కెట్‌లో నిర్వహించిన జూకి కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేడు తెలంగాలో అందరి ఆత్మగౌరవం పెరిగి ఆనందంగా జీవిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లోనూ సూర్యాపేటను మరింత అభివృద్ధి పథంలో నడుపుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి చేతులు మీదుగా జూకి మిషన్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగు లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆర్డీవో వీరబ్రహ్మాచారి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టకిశోర్, బీసీ సంక్షేమ అధికారి అనసూయ, వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



బేడ బుడగ జంగాలకు గుర్తింపు ఇవ్వని ప్రభుత్వం



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బేడ బుడగ జంగాలకు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని బేడబుడగజంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు బాణాల వెంకన్న ఆరోపించారు.ఆదివారం సూర్యాపేటలోని జమునానగర్‌లో బేడ బుడగ జంగాల మండల కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేడబుడగ జంగాల ఓట్లను వేయించుకుంటున్న నాయకులు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో, అసెంబ్లీలో ఎక్కడా కూడా బేడబుడగ జంగాల కోసం పోరాటం చేసే నాయకుడు లేరన్నారు.మాల,మాదిగల తర్వాత మూడవ స్థానంలో ఉన్న తమను ఆదరించే నాథుడే లేడన్నారు. తాము నివసించే ప్రాంతాల్లో సైతం సరైన వసతులు ప్రభుత్వం కల్పించలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఓట్లకు మాత్రమే బేడ బుడగ జంగాలను వాడుకుంటున్నారని ఆరోపించారు. మా బేడ బుడగ జంగాల ఓట్లు తెలంగాణలో 25 లక్షల ఓట్లు ఉన్నాయన్నారు. బుర్రకథలు, బాగోతాలు, తోలు బొమ్మలు ఇలాంటి కలలు ఎన్నో వేసుకుంటూ పొట్ట పోసుకుంటున్న కళాకారులకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. కళాకారుల కార్డులు ఉన్నా కూడా పెన్షన్లు దక్కే పరిస్థితి లేదన్నారు.బేడ బుడిగ జంగాల సంఘం సూర్యాపేట మండల అధ్యక్షుడిగా వానరాశి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా రేవల్లి వెంకన్న, గ్రామ అధ్యక్షుడిగా పురాణపు సుధాకర్,ఉపాధ్యక్షుడిగా మోతే జానయ్యను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వానరాశిలింగయ్య, వెంకన్న ,మూత సైదులు,పురాణపు అంజయ్య ఎదురుగట్ల లక్ష్మయ్య ఎదురుగట్ల భద్రయ్య, లింగయ్య,ఇస్తారు, పర్వతం ఎల్లయ్య గోలయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులు సత్తా చాటడం ఖాయం

నవతెలంగాణ-మోతె

రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులు తమ సత్తాను చాటడం ఖాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అధికార పార్టీ బీఆర్ఎస్‌ను ఓడిస్తామని హెచ్చరించారు మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టులు మద్దతు గెలిచిన బీఆర్ఎస్ నాయకులు భవిష్యత్‌లో వామపక్షాలతో కలిసి పని చేస్తామని చెప్పి ఏకపక్షంగా అన్ని సీట్లకు అభ్యర్థులను ప్రకటించడం దారుణమన్నారు.కమ్యూనిస్టులను మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఓడించడం ఖాయమన్నారు. సెప్టెంబర్ 10 నుండి 17వ తేదీ వరకు మండలవ్యాప్తంగా అమరవీరుల వార్షికోత్సవం నిర్వహించి వారి స్థూపాలకు నివాళులర్పిస్తామన్నారు ఈ సమావేశంలో మండల కార్యదర్శ ముల్యార్ గోపాల్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, సోమగాని మల్లయ్య, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య బానోతు లచ్చీరామ్ పాల్గొన్నారు.



జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులను ఎత్తివేయాలి

• 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుకయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసుల్ని వెంటనే ఎత్తివేయాలని ఆయన సతీమణి, 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక యాదవ్ డిమాండ్ చేశారు.తన భర్త పై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా ఆదివారం స్థానిక గాంధీనగర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.తన భర్త బహుజన వాదం ఎత్తుకున్నందుకే మంత్రి జగదీశ్‌రెడ్డి కక్షగట్టి తన భర్తపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.మంత్రి దగ్గర ఉన్నప్పుడు మంచివాడైన తన భర్త ఇప్పుడు ఎలా కబ్జాకోరు అయ్యాడో మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఒకటే రోజు దాదాపు 70 కేసులు పెట్టడం వెనుక మంత్రి ప్రోద్బలం ఉన్నదని విమర్శించారు.తన భర్తకు ఏదైనా ప్రాణహాని జరిగితే దానికి బాధ్యత మంత్రి జగదీశ్‌రెడ్డిదేనని తేల్చి చెప్పారు.నాలుగేండ్ల నుండి కుల అహంకారంతో తన భర్తను మంత్రి రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.డీసీఎంఎస్ చైర్మెన్ పదవి ఇచ్చినా పని చేయనివ్వడం లేదని,కులం పేరుతో దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బడుగు బలహీన వర్గాలకు సేవ చేస్తుంటే తనకంటే ప్రజలలో ముందు ఉంటాడని భావించి అక్రమ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. తాను మహిళా నాయకురాలి గా మంత్రి గెలుపుకు అహర్నిశలు శ్రమించానని దానికి బదులుగా తన భర్త పై మంత్రి అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమని తెలిపారు.గతంలో తన భర్తపై హత్యాయత్నం చేసిన ఉగ్గం బుచ్చిరాములును మంత్రి చేరదీసి అతని చేత తన భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేయించడం కుట్రలో భాగమేనని ధ్వజమెత్తారు.అదేవిధంగా తన భర్త అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు గన్ మెన్లను అడ్డుపెట్టుకుని బెదిరించినట్లు నిరూపిస్తే తాము బహిరంగ శిక్షకు సిద్ధమన్నారు.పెండెం కృష్ణతో ఎలాంటి క్రయవిక్రయాలు జరగలేదన్నారు.అనంతరం ఆమె అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ జానయ్య యాదవ్ అభిమానులతో కలిసి గాంధీ నగర్ నుంచి జనగాం క్రాస్ రోడ్ కు భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా మంత్రి దిష్టి బొమ్మ ను ఊరేగింపుగా నిర్వహించారు. పోలీస్ లు ముందస్తుగా రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద బారికేడ్స్ ర్పాటు చేసి కట్టడి చేశారు.ఇక్కడ కొద్దిసేపు ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది.ర్యాలీగా వస్తున్న వారిని అరెస్ట్ చేస్తారనుకున్న పోలీసులు వాటికి నచ్చజెప్పి వెనక్కు పంపించారు.



వరుస దొంగతనాలతో భయపడుతున్న పట్టణవాసులు

• సీసీ కెమెరాలున్నా భయపడని దొంగలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడలో వరస దొంగతనాలతో పట్టణ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున శ్రీనివాస థియేటర్ సమీపంలో ప్రధాన రహదారిపై ఉన్న లక్ష్మీ ఎలక్ట్రికల్స్ యజమాని బెల్లంకొండ రఘు అనంతగిరి మండలం త్రిపురారం గ్రామంలో తన వ్యవసాయ పొలంలో ఉప్పలమ్మ దేవునికి పెట్టుకునే క్రమంలో ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు అక్కడికి వెళ్లారు. తన బామ్మర్ది మురళి హైదరాబాద్ నుండి కోదాడలోని ఇంటికి వచ్చి 5 గంటలకు చూసేసరికి తలుపులన్నీ పగలగొట్టి ఉన్నాయి. విషయం గ్రహించిన మురళి తన బావ రఘుకి సమాచారం అందించారు. అప్పటికే తలుపులు తాళాలు పగలగొట్టి ఉన్నాయి. ఇంటిలో దొంగలు పడి సుమారు పది లక్షల రూపాయల నగదు దొంగలించారని, కొన్ని నెలల్లో కూతురు వివాహం ఉన్నదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇదే రీతులు పట్టణంలో అనేక దొంగతనాలు చోటుచేసుకున్నాయి. సీసీ కెమెరాలు ఉన్నా కానీ దొంగలు భయపడడం లేదు. పోలీసులు గస్తీ పెంచాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు. ఎవరు లేని ఇండ్లే టార్గెట్ చేస్తూ దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు.



ఆసియా హోటల్‌ను ప్రారంభించిన తూముల సురేష్‌రావు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలో నజీమా ఆసియా హోటల్, ఫాస్ట్ ఫుడ్ బిర్యాని సెంటర్‌ని కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్‌రావు మాట్లాడుతూ హోటల్లో పరిశుభ్రమైన, రుచికరమైన, క్వాలిటీ భోజనాన్ని వినియోగదారులకు అందించి మన్నలను పొంది అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నెమ్మది లింగయ్య, చేనగాని రాంబాబు, మండలకాంగ్రెస్ కార్యకర్త ఒగ్గు రవి, సైదులు, సయ్యద్, లతీఫ్, ఎడవల్లి వెంకన్న, బిక్షంరెడ్డి, పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ రిజర్వేషన్ల సాధనకు పోరాడుదాం

• ఎంప్లాయీస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు కోల కర్నాకర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ముదిరాజ్ రిజర్వేషన్ సాధనకై పోరాడుదామని ఎంప్లాయీస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు కోల కర్నాకర్ ముదిరాజ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కోటమైసమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ గా మార్చాలన్నారు.8 శాతం ఉన్న ముదిరాజ్‌లకు చట్టసభల్లో 20 సీట్లతో పాటు 4 పార్లమెంట్ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలని తెలిపారు.వారి కులగణన చేపట్టి విద్యారంగానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోల వనిత, కుంటమధు, యాటకారిమహేష్, ఎల్లబోయిన కృష్ణ, ఎల్లబోయినరామకృష్ణ, నాగరాజు, భువనగిరి మహేష్, నల్లమేకలభిక్షం, సాగర్, పెసర మహేష్, సాయి, శ్రీకాంత్ ప్రశాంతి, నరేష్, పవన్ వెంకటేష్, కార్తీక్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఎండిపోతున్న వరి పంటలను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అధికారంలో 480 సాగర్‌లో 487 అడుగుల నీరు ఉన్నప్పుడే సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశారని, ప్రస్తుతం సాగర్ ఆయకట్టు 518 అడుగులు ఉందని ఇప్పటికైనా సాగర్ ఎడమకాలువ ద్వారా ఆయకట్టుకు నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, గుజ్జుల వెంకటయ్య, చందాల బిక్షం, చీపూరి తిరుపతయ్య, మాధవరావు, చిన్నసాయిలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కేంద్రంలో మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధాన నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 9న కలెక్టరేట్ ముందు కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను కోరారు.సోమవారం స్థానిక అమరవీరులభవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.బీజేపీప్రభుత్వం కార్పొరేట్ విధానాలను అమలుచేస్తూ కార్మికులసంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు.ఈ సమావేశంలో యాకోబ్, వి.సైదులు, రసమియా, రామ్మూర్తి, పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎంపీపీ నెమ్మది భిక్షం కాలికి శస్త్ర చికిత్స నిర్వహించుకుని విశ్రాంతి పొందుతుండగా సూర్యాపేటలోని వారి గృహానికి వెళ్లి మండలంలోని అనంతారం ఎంపీటీసీ మామిడి రేవతిపరంధాములు సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఎంపీపీ త్వరగా కోలుకోని ప్రజాసేవకు రావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుటుంబసభ్యులు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్,మంత్రి జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీ సంస్థ ప్రభుత్వంలో విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ఆర్టీసీ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపాయని డిపో మేనేజర్ సురేందర్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ హైదరాబాద్ జోనల్ జాయింట్ సెక్రెటరీ సుంకర శ్రీనివాస్ లు అన్నారు.సోమవారం స్థానిక ఆర్టీసీ డిపో ముందు సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు వారు పాలాభిషేకం నిర్వహించి,స్వీట్లు పంపిణీ చేసి భాణా సంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో టీఎంయూ సీనియర్ నాయకులు బెల్లీ నరసయ్య, డివిజన్ చైర్మన్ బొజ్జ సైదులు, డివిజన్ సెక్రెటరీ చెరుకు వెంకటయ్య, డిపో ప్రెసిడెంట్ ఎండి గని, డిపో కార్యదర్శి ఎం లచ్చయ్య, సహాయ కార్యదర్శి మాచర్ల భాస్కర్,డి భాను, మహమ్మద్ జానీ పాషా, మహిళా కార్యదర్శి ఎన్ సావిత్రి ,సహాయ కార్యదర్శులు డి ఎల్లమ్మ , మాధవి, రేణుక, మేరీ ,కోన నాగరాజు,రేకల ప్రకాష్, కొల్లు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పేదల భూములను కబ్జాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట

పేదల భూములను కబ్జాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.29వ వార్డులో కాంగ్రెస్ హయాంలో స్టడీ సర్కిల్ కు కేటాయించిన 21 గుంటల భూమిని బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారని విమర్శించారు.మంత్రి అవినీతి సూర్యాపేట నుండి హైదరాబాద్ వరకు ఉంటే జానయ్యయాదవ్ భూకబ్జాలు జనగాం క్రాస్‌రోడ్ నుండి వ్యాపించాయన్నారు.ఈ భూకబ్జాలపై ఈడీతో ఎంక్వయిరీ చేయించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాల, మాదిగలకు, మాదిగ ఉపకులాలకు మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఒక్కో కార్పొరేషన్‌కు రూ.750 కోట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.ఎస్టీలకు తుకారం ఆదివాసి, సంతు సేవాలాల్ లంబాడీ,గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్కో కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.టెన్త్ ఉత్తీర్ణులైన ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు రూ.10వేలు, ఇంటర్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీవిద్యార్థులకు రూ.25 వేలు, పోస్టుగాడ్యుయేట్లకు రూ.లక్ష, పీహెచ్‌డీకి రూ.5లక్షలు అందజేస్తామన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి: ఎమ్మెల్యే
నవతెలంగాణ-ఆలేరుటౌన్

2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల ఆలేరు నియోజకవర్గ అభ్యర్థిగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని (సోమవారం) ఉదయం 10 గంటలకు వడాయిగూడెం చౌరస్తా నుంచి శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి పాదాల వరకు నిర్వహించనున్న భారీ బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆదివారం కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పాదాల వద్ద స్వామి వారికి కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించి, గుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ చేపట్టనున్నట్టు తెలిపారు.గుండ్లపల్లి వద్ద గల లక్ష్మీనర్సింహాస్వామి ఫంక్షన్‌హాల్‌లో ఆలేరు నియోజక వర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ ప్రతినిధులు, నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, రైతుబంధు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సెప్టెంబర్ 2న వ్యకాస జిల్లా కమిటీ సమావేశం
నవతెలంగాణ-భువనగిరి

సెప్టెంబర్ 2 తేదీన భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సమావేశంలో సభ్యులందరూ పాల్గొనాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, భూపంపిణీలో అనుసరిస్తున్న విధానాలపై, కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టం అమలు విషయంలో, కనీసం వేతనాలు అమలు చేయడంలో అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా తీసుకోబోయే పోరాటాల గురించి చర్చిస్తా మన్నారు. సమా వేశానికి ముఖ్యఅతిథులుగా సంఘం రాష్ట్రప్రధానకార్యదర్శి ఆర్.వెంకట్రాములు హాజరుకానున్నట్టు పేర్కొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి
నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు వెంటనే ప్రకటించాలని అఖిలపక్ష మాజీ కో కన్వీనర్ పసుపునూర్ వీరేశం అన్నారు. ఆదివారం పట్టణంలోని షాదీఖాన ఫంక్షన్‌హాల్‌లో ఆయన మాట్లాడారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నా యన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సుము ఖంగా ఉన్నారని, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు ఒత్తిడి తీసుకు రావాలన్నారు. పటాన్‌చెర్వు, రామాయంపేట రెవె న్యూ డివిజన్లు ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తూ , ప్రకటన చేయాలన్నారు. సమావేశంలో సముద్రాల. సత్యం, బాంబే రవి, ఎండి. సలీం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు
నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణం బీర్ల నివాసంలో ఆదివారం, తుర్కపల్లి మండలం గంధమల్ల నుండి కాంగ్రెస్‌లోకి భారీగా, సుమారు100మంది యువకులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో పార్టీలో చేరారు.ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరులో మార్పుకునాందిగా గంధం మన ప్రజలు అందరూ కూడా, అందులో యువత చాలామంది కాంగ్రెస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు.ఇప్పటికైనా యువకులు నడుం బిగించి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దదించాలని కోరారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఆలేటి ఆనంద్, ఇటిక్యాల శ్రవణ్‌కుమార్, ఇటిక్యాల మహేష్, శ్రీకాంత్, నర్సింహులు, ప్రశాంత్, గడిపే చందు, హేమంత్ , జహంగీర్,వంశీ, ఎల్లేష్, భిక్షపతి, ప్రవీణ్ , ప్రశాంత్, భిక్షపతి, మనోహర్, నవీన్, మధు, వంశీ, మహేష్, ప్రశాంత్, మహేష్, నరేష్, భాను, రాజు, ఎండి సైయ్యద్, రాజు, మధు, సందీప్, రాజు, సందీప్, అశోక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఈరసరపు యాదగిరిగౌడ్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, రాష్ట్ర నాయకులు శంకర్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, తుర్కపల్లి పట్టణ అధ్యక్షులు సోమల్లవెంకటేష్, ఎంపీటీసీ మోహన్‌బాబు నాయక్, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, సీనియర్ నాయకులు భాస్కర్‌నాయక్, రాజుగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్, యూత్ అధ్యక్షులు కలకుంట్ల శ్రీకాంత్‌గౌడ్, వినోద్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ పాలనలో నియోజకవర్గం వెనుకబాటు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ఆలేరు నియోజకవర్గం వెనుకబాటు గురైందని కర్నాటక బీజేపీ ఎమ్మెల్యే చంద్రుకేలామాను అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్‌ఎస్,కాంగ్రెస్ రెండు ఒక్కటేనన్నారు. కాంగ్రెస్‌లో గెలిచిన వారు మళ్ళీ బీఆర్‌ఎస్‌లో చేరుతారని తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలో నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలు సొంతిల్లు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.ఆలేరు ఎమ్మెల్యే మాత్రం ఎన్నో భవనాలు నిర్మించుకున్నారని ఆరోపించారు.ప్రధాని మోడీ మంకీబాత్ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా వీక్షించారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్‌గౌడ్, పడల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ రాఘవుల నరేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ సంఘు భూపతి, తోట మల్లయ్య, తోట వెంకటయ్య, పత్తిరాములు, జహంగీర్, రాఘవేంద్ర, నందగంగేష్, జటసిద్ధులు, పస్తాం ఆంజనేయులు, వడ్డేమాన్ కిషన్, కల్పన పాల్గొన్నారు.

మినీ అంగన్వాడీ టీచర్లను గుర్తించిన ఘనత సీఎం కేసీఆర్‌దే

• మినీ అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ

నవతెలంగాణ-భువనగిరి

మినీ అంగన్వాడీ టీచర్లను ప్రధాన అంగన్వాడీ టీచర్లుగా అప్‌గ్రేడ్‌చేసి ఉత్తర్వులు జారీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆడపు వరలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు ఆదివారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మినీ అంగన్వాడీ టీచర్స్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీలత, భాగ్యలక్ష్మి,సునీత,భార్గవి, రాణి ,దేవేంద్ర,లలిత, శివరాని,మంజుల, రాజేశ్వరి,బుజ్జమ్మ, స్వప్న,అంగుర, విజయ పాల్గొన్నారు.

గద్దర్ సంస్మరణసభను జయప్రదం చేయండి
నవతెలంగాణ-రామన్నపేట

సెప్టెంబర్ 4న ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ, ఆటా-పాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు కోరారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆదివారం గద్దర్ సంస్మరణ సభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆటాపాటతో నిళులర్పించాడానికి ప్రజలు, గద్దర్ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష,కార్యదర్శులు నకిరేకంటి సురేష్, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్, గంటెపాక భిక్షం, నాంపల్లి భిక్షం, బాసాని సాయి, రాఘవపురం పోశయ్య, నాతి మహేష్,కంబాలపల్లిశాంతి,మజహర్‌తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి
నవతెలంగాణ-ఆలేరుటౌన్

గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, తెల్ల రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పేదలను గుర్తించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ ప్రభుత్వాన్ని కోరారు.పట్టణంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన పదేండ్ల నుండి ఇండ్ల నిర్మాణం చేసుకోకపోవడం వలన పట్టణంలోని అనేక మంది పేదలు అద్దె ఇళ్లల్లో ఉంటున్నారని తెలిపారు.శిథిలావస్థకు చేరిన పెంకుటిళ్లలో నివాసం ఉంటున్నారని , గత్యంతరం లేని పరిస్థితులలో ఒక ఇంటిలో, రెండు నుండి మూడు కుటుంబాలు నివాసం ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.లబ్దిదారుల ఎంపికలో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఇస్తామని నిబంధన ఉండడం వల్ల నిజమైన లబ్దిదారులు అనేక మంది పేదల దీనికి అర్హత కోల్పోతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోరిగాడి రమేష్,గనగాని మల్లేశం, తాళ్లపల్లి గణేష్, కాసుల నరేష్, చెన్న రాజేష్, బోనగిరి గణేష్, వడ్డేమాన్ విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు
నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నాయని దుయ్యబట్టారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడా బాబుల కొమ్ముగాస్తుందన్నారు.పేద ప్రజలను విస్మరిస్తూ అటు దేశంలో ఇటు రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాల వల్ల సామాన్యుడి జీవనం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో మునుగోడు నుంచి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ చౌటుప్పల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండలాధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు నల్లెంకి వెంకట్‌గౌడ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెద్దగోని రమేశ్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదగోని శేఖర్‌గౌడ్, ఎస్సీసెల్ మండలఅధ్యక్షులు ఊదరినర్సింహ, రెడ్డిబాయి గ్రామ శాఖ నాయకులు గంగాపురం వెంకటేష్,ఊదరి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక ఓటరు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

• అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-భువనగిరి



ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు కోరారు.ఆదివారం భువనగిరి పట్టణంలోని గంజి హైస్కూల్‌లో 66, 69, 70, విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలోని 73, 74 నెంబర్ పోలింగ్‌కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతెన్నులను, ఓటరు జాబితాలను పరిశీలించారు.బీఎల్‌ఓల వద్ద గల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల వివరాలను పరిశీలించారు.ప్రత్యేక శిబిరంలో అప్పటి వరకు ఎంతమంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నది, ఫారమ్-6, 8 ఎన్ని వచ్చాయని ఆరా తీశారు.ప్రత్యేక శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2,3వ తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు.అక్టోబర్ ఒకటి 2023 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక శిబిరాల రోజులలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని తెలిపారు.కొత్తగా ఓటరు నమోదుకు ఫారం- 6, సవరణలు, మార్పులు, చేర్పులకు ఫారం 8, తొలగింపునకు ఫారం 7 ను వినియోగించుకోవాలని తెలిపారు.ఆయా ఫారాలు అన్ని పోలింగ్‌కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రత్యేక ఓటరు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఓటరుజాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది,ఏవేని తప్పులు ఉన్నాయా అన్నది చెక్ చేసుకోవాలన్నారు.ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటే కీలకమని గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హరికిషన్, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలుకాదు...రాజకీయ వాటా కావాలి



నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

రాజకీయ పార్టీలు సంక్షేమ పథకాలు ఇవ్వడం కాదు.. రాజకీయ వాటాను ఇవ్వాలని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి డిమాండ్ చేశారు.ఆదివారం పోచంపల్లి మహాజన సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆగస్టు 30న సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే పద్మశాలి శంఖారావం సభను పద్మశాలీలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ మేం ఎంతో మాకు అంత అన్న నినాదంతో అని ప్రతి పద్మశాలి నిర్వహించాలన్నారు.అంతేకాకుండా రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగేలా రేపటి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జి అవ్వారి భాస్కర్, రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్,అఖిల మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుష్యంతల , డాక్టర్ కర్నాటి శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కా వెంకటేశ్వర్లు ,మహాజన సంఘం ఉప్పా అధ్యక్షులు అంక మురళి, తడక వెంకటేష్ ,తడక రమేష్, సంఘం చంద్రయ్య, యేనం శివకుమార్ , తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకింది కిరణ్, యువజన సంఘం అధ్యక్షులు రాము , అఖిలభారత పద్మశాలి సంఘం వర్కింగ్ కమిటీ సభ్యులు విడమ్ శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, నాయకులు కర్నాటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

చీరిక కమలమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు
నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



పంతంగి గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు,చౌటుప్పల్ సింగిల్ విండో మాజీ చైర్మెన్ చీరిక సంజీవరెడ్డి మాతృమూర్తి శనివారం అనారోగ్యంతో మృతిచెందారు.ఆమె పార్థివదేహంపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, కల్లూరి మల్లేశం, నర్సిరెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.చీరిక కమలమ్మ కందాల రంగారెడ్డి గారి అనుచరులుగా కొనసాగుతూ తన కుమారుడు చీరిక సంజీవరెడ్డిని ప్రజాజీవితంలోకి తీసుకొచ్చిన గొప్ప మాతృమూర్తి అని కొనియాడారు.ఇలాంటి తల్లులు నేటి సమాజంలో ప్రజా ఉద్యమాలు చేయడానికి ఎంతో అవసరమని చెప్పారు. పార్టీ కార్యక్రమాలకు,ప్రజా ఉద్యమాలకు చీరిక కమలమ్మ ఎంతో సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,ఎండి పాషా,అలివేలు,బోయ యాదయ్య,అంతటి అశోక్, బత్తుల దాసు,ఆర్టీవో పాషా,ఎర్ర ఉషయ్య,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, నివాళి



నవతెలంగాణ-భువనగిరి

టీపీసీసీ అధ్యక్షుడు ఏనుముల రేవంత్‌రెడ్డి,టీపీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరిగారి ప్రీతం ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ ఎస్సీ విభాగంజిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ ప్రకటించిన చేవెళ్ల దళిత డిక్లరేషన్ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ డిక్లరేషన్‌లో పేర్కొన్న పథకాలను దళిత గిరిజన గ్రామాలలో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు.రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నియంతపాలనకు చరమగీతం పాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ భువనగిరి మండలఅధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు కొండపురం గణేష్, జిల్లా నాయకులు చుక్కస్వామి, కాంగ్రెస్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, ఎండి రఫియుద్దీన్ ఘోరీ, యువజన కాంగ్రెస్ నాయకులు పడిగల ప్రదీప్,జిట్టామల్లారెడ్డి, ఎర్రమహేష్, పల్లేపాటి నర్సింగ్, ఐలాపురంబాబు, బర్రె నరేందర్, భూషపాక ఈశ్వర్‌బాబు, కొండమడుగు రాము, మందభాను, పల్లేపాటి సురేందర్, పెంబర్తి రాజేష్, గోపి,రాజు పాల్గొన్నారు.

పట్టుబడ్డ అంతర్రాష్ట్ర దొంగ
నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



అంతర్రాష్ట్ర దొంగ ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.దీనికి సంబంధించిన వివరాలను ఏసీపీ శివరాంరెడ్డి వెల్లడించారు.ఆదివారంఉదయం ఐదున్నర గంటలకు పాముకుంట ఎక్స్‌రోడ్డులో ఎస్ఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వెహికల్ తనిఖీ చేస్తుండగా టీవీఎస్ ఎక్సెల్‌పై యాట రమేష్ తండ్రి సత్తయ్య, కొన్నే గ్రామం, బచ్చన్నపేట మండలం జనగామ డిస్ట్రిక్ట్, పోలీసులను చూసి పారిపోతుండగా ఎస్ఐ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు రవికుమార్ పోలీస్‌స్టేషన్ గుండాల, శ్రీనివాస్ పోలీస్‌స్టేషన్ తుర్కపల్లి, రాజపేట కానిస్టేబుళ్లు దేవేందర్, మారుతి, గోవింద్, ప్రేమ్‌కుమార్, సంధ్యలు పట్టుకున్నారుయాట రమేష్ బతకడానికి బైక్ పంచర్లు చేసేవాడు. గతంలో 2010 నుండి 2020 వరకు 19 దొంగతనాల కేసులలో నిందితులుగా ఉన్నాడు.వాటిలో వరంగల్ కమిషన్‌రేట్ పరిధిలో బచ్చన్నపేట 2, జనగాం 1, సిద్దిపేట కమిషన్‌రేట్ పరిధిలో చేర్యాల 3, కొమురవెల్లి 1, మద్దూర్ 2, రాచకొండ కమిషనరేట్ పరిధిలో బీబీనగర్ 3, మోటకొండూర్ 1, తుర్కపల్లి 6, వీటిలో కొన్నింటిలో జైలు శిక్ష కూడా అనుభవించాడు. 2020లో జైలు నుంచి రిలీజ్ అయ్యాడు.ఏడాది పాటు కామ్‌గా ఉన్నాడు.తర్వాత ఆన్లైన్ రమ్మీ, బెట్టింగ్ వంటి వ్యసనాలకు అలవాటు పడి ఎక్కువ మొత్తంలో డబ్బులు కావాల్సి వచ్చి మళ్ళీ దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇప్పుడు 13 దొంగతనం నేరాలు ఒప్పుకున్నాడు.వాటిలో 6 దేవస్థానంలో దొంగతనాలు చేశాడని, 7 రాత్రిపూట తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు చేశానని ఒప్పుకున్నాడని, రాచకొండ కమిషనరేట్ పరిధిలో గుండాల 1, యాదగిరిగుట్ట 1, రాజపేట 6, సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో చేర్యాల 2, కొమురవెల్లి 1, మద్దూరు 1, వరంగల్ కమిషనర్ పరిధిలో బచ్చన్నపేట 1, ఉన్నాయి అన్నారు. అతడు పట్టుబడినప్పుడు టీవీఎస్ ఎక్సెల్ వెహికల్‌తో పాటు అతని బ్యాగులో మూడున్నర తులాల బంగారం, ఒక కేజీ వెండి పట్టుకున్నారు.ఇంకా ఆరున్నర బంగారం అట్టిక గోల్డ్ కంపెనీలో తాకట్టు పెట్టాడు.వాటి విలువ మొత్తం ఏడు లక్షలు ఉంటుంది. వాటిని మొత్తం సీజ్ చేశామని కోర్టులో అప్పగిస్తాం. ఇప్పటివరకు మొత్తం అతని మీద 32 దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ
నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎలగందుల నరేష్ కుటుంబాన్ని ఆదివారం పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించారు.50 కిలోల బియ్యం అందజేశారు.కుటుంబసభ్యులకు పరామర్శించి, ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతకిందిమురహరి, చిక్క శ్రావణ్‌కుమార్, వంగరిశివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేశ్,గజ్జెల రమేష్, చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకిందిబాలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేత
నవతెలంగాణ-ఆలేరురూరల్

థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో అంతర్జాతీయ సహకార సంఘాల అభివృద్ధిపై జరుగుతున్న సదస్సులో ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాల్గొని నేడు స్వదేశానికి తిరిగి వస్తున్న సందర్భంగా ఆలేరు మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం హైదరాబాదులోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు.పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్,గ్రామ సర్పంచులు బండ పద్మ పర్వతాలు, బక్క రాంప్రసాద్,గ్రామ శాఖ అధ్యక్షులు జంగాస్వామి, బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు భానుచందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి
నవతెలంగాణ-ఆలేరురూరల్

18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఓటరు నమోదు శిబిరాలను సందర్శించి మాట్లాడారు.బూతు లెవల్ అధికారులు ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అందు బాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేంద్రాచారి, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.



మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత
నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన సాల్వేరు రాజేశ్వర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.పేదరికంలో ఉన్న రాజేశ్వర్ కుటుంబాన్ని ఆదుకోవడానికి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు రూ 57,500 సేకరించి రాజేశ్వర్ కుటుంబానికి ఆదివారం అందజేశారు.అంతకుముందు రాజశేఖర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గోదాసు రమేశ్, పొట్లపల్లి శ్రీధర్, బోయపల్లి రాములు, నర్సింహాచారి, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగయ్య, వీరేశం, ముత్యాలు, బాషా, లాయఖ్ అలీ, నర్సింహ, లక్ష్మణ్, రమేశ్, పాల్వంచ హరికిషన్, బొడ్డు శ్రీను, విజయ్ భాస్కర్, సిందంలింగయ్య, వంగాలస్వామి, జగన్, కృష్ణారావు, వెంకటేశం, రాజేశ్వర్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



రాజకీయ విభాగం ఉపాధ్యక్షునిగా చిక్క నర్సింహ
నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చెందిన చిక్క నర్సింహను అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఉపాధ్యక్షునిగా నియామకం చేస్తూ ఆ సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ఆదివారం చిక్క నర్సింహకు నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.తన నియామకానికి సహ కరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు బొల్లశివ, కందగట్లభిక్షపతి, గుర్రంపాండురంగం పాల్గొన్నారు.

గొంగిడి దంపతులకు ఘనస్వాగతం
నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

థాయిలాండ్ లోని బ్యాంకాక్‌లో అంతర్జాతీయ సహకార సంఘాల అభివృద్ధిపై జరిగిన వర్క్ షాప్‌లో పాల్గొని తిరిగి భారతదేశానికి తిరిగి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్‌చైర్మెన్,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్,గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిలకు బీఆర్‌ఎస్ శ్రేణులు శంషాబాద్ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికాయి.ఈ కార్యక్రమంలో బి ఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు కర్రె వెంకటయ్య, బీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, జిల్లా నాయకులు పులేపాక అశోక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి అహ్మద్, సయ్యద్ బాబా, యాకుబ్, సదానందం ఆవులసాయి పాల్గొన్నారు.

పరామర్శ
నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు కాంగ్రెస్ అధ్యక్షులు,ఎజాస్ కుమారుడికి ఇటీవల వినికిడి సమస్యకు ఆపరేషన్ జరగడంతో విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య నివాసం వద్దకు వెళ్లి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జైనుదిన్, వి.ఉప్పలయ్య, కలకుంట్ల లోకేష్, పర్రె రమేష్, మార్క్,అజయ్, జహంగీర్, నరేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీదే గెలుపు

నవతెలంగాణ-నాగారం

తుంగతుర్తి నియోజకవర్గంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ యూత్ సీనియర్ నాయకులు మొగలగాని అనిల్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌కి దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నియోజకవర్గం లో మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని అంజలీపురం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కుందూరు విజయభాస్కర్‌రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి గత కొన్ని రోజుల క్రితం కింద పడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం విజయభాస్కర్‌రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

ఆర్థికసాయం అందజేత

బొమ్మలరామారం :మిత్రుడు శంకర మరణం చాలా బాధాకరమని చిన్న నాటి మిత్రులు అన్నారు.మండలంలోని హాజీపూర్ గ్రామం మాజీ సర్పంచ్ ధీరావత్ శంకర్‌నాయక్ అనారోగ్యంతో మరణించడంతో 1996-97 బొమ్మలరామారం హైస్కూల్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు వారి కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొడిమాల శ్యాం సుందర్‌రెడ్డి, మైలారం జంగయ్య, తాళ్ళ మహేందర్ రెడ్డి,కౌడి ప్రభాకర్, మోతీలాల్,రేగు పోచయ్య, ఈగల బాల్‌రాజు, బోనం కూర సుదర్శన్, తిరుమల వెంకటేష్, మల్లాగౌడ్, మధుసూదన్,ఈరేకార్ శరత్ బాబు, బేతాళ క్రిష్ణ, దుబ్బాక సంజీవ, బండ్ల సత్యనారాయణ, రెడ్డబోయిన నర్సింహులు, లక్ష్మీ ప్రసాద్, జెల్ల జనార్దన్, జూపల్లి వెంకటేష్, ప్రమీల, ప్రభావతి, వీణ, నిరుపమ, మహేశ్వరి, జ్యోతి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజు హాకీ టోర్నమెంట్

నవతెలంగాణ-భువనగిరి

గ్రాసరూట్ హాకీ ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ తరపున భువనగిరి హాకీ అకాడమీ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ టోర్నీ నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఒలంపిక్ అసోసియేషన్ కన్వీనర్ నాగారం అంజయ్య మంచకొండ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు శ్రావణ్ టోర్నమెంట్స్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగారం అంజయ్య మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. హాకీ అసోసియేషన్ అధ్యక్షులు ఓవైసీ ఖాద్రి మాట్లాడుతూ భువనగిరి అకాడమీ లో శిక్షణ పొందిన 43 మంది జాతీయస్థాయిలో టోర్నమెంట్‌లో టోర్నమెంట్‌లో పాల్గొన్నారని తెలిపారు

కొనసాగుతున్న మండల దీక్ష

రాజపేట:మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 383 వ రోజుకు చేరింది. ఈ దీక్షకి గుర్రంసిద్ధిరాములు, ఉపసర్పంచ్ గంజిపాండు, చల్లూరిచిన్నపోశయ్య, భోగవెంకటయ్య, బొద్దులవెంకటేశం, బల్లమురళీ, సామలభాస్కర్, బొమ్మనరేశ్ ,ఎలగందులశ్రీనివస్, కుందనపల్లిరాజు, కటకంశ్రీనివాస్ ,, గణపురం నర్సింహులు, లెల్లెపటిపాపిరెడ్డి, యం.డి.హుషేన్, లెల్లపాటినర్సిరెడ్డి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడియే రేణుక పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి

నవతెలంగాణ-దేవరకొండ

రానున్న ఎన్నికలలో బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు గ్రామీణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని కర్ణాటక మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభు చవాన్ అన్నారు. బిజెపి కేంద్ర పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో ఎమ్మెల్యే ప్రవాసి యోజన కార్యక్రమంలో భాగంగా గత ఎనిమిది రోజులుగా అన్ని మండలాల్లో పర్యటించినట్లు తెలిపారు. ఆదివారం దేవరకొండ నియోజకవర్గం కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని, గ్రామీణ స్థాయిలో ప్రజలందరూ కేసీఆర్ కుటుంబానికి తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపించే యోచనలో ఉన్నట్టు పేర్కొన్నారు.ఈ సమావేశంలో బీజేప జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న మౌని రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఏ టి కృష్ణ, కళ్యాణ్ నాయక్, గుండాల అంజయ్య, కొమ్ము వెంకటయ్య, జల్దా భాస్కర్, సోమిడ్డి రాజు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్మికుల సంఘం భవనం ప్రారంభం

చిట్యాలటౌన్ :ముదిరాజులను ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే రాష్ట్రంలో ఉన్న మత్స్య కార్మికుల సొసైటీలకు సబ్సిడీపై చాప పిల్లలను పంపిణీ చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం భువనగిరి రోడ్డులో గల మల్లన్న గుట్ట సమీపంలో పాండవ ముదిరాజ్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన పాండవ ముదిరాజు సొసైటీకి 15 లక్షల ఆర్థిక సహాయాన్ని ఇస్తానని హామీ ఇచ్చారు. అఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి. సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, పొన్నం లక్ష్మయ్య జిట్ట చంద్రకాంత్, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంతో పాటు ఆత్మరక్షణ అవసరం

నవతెలంగాణ-ఆలేరురూరల్

మనిషికి ఆరోగ్యంతో పాటు ఆత్మరక్షణ అవసరమని రుద్రమదేవి అకాడమీ చీఫ్ సెల్ఫ్ ఇన్‌స్పెక్టర్ రవి అన్నారు.ఆదివారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్టు టెస్టుల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.25 మందికి ఎల్లో బెల్ట్‌టెస్టులు



నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందించామన్నారు.ఆరోగ్యంతో పాటు ఆత్మరక్షణ వేగం నైపుణ్యం దీక్షలో కూడిన సాధన ఏకాగ్రత అవసరమన్నారు.దీనివల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో కలిగి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ నారాయణ, లక్ష్మి, మాస్టర్‌బద్రి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలకేంద్రానికి చెందిని నాయినిమల్లయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందాడు.మృతునిది బీద కుటుంబం కావడంతో శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు కూకుట్ల ఈశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబసభ్యులకు రూ.25 వేల నగదు, 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షులు అందే మహేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌యాదవ్, జిల్లా యువజన శాఖ ఉపాధ్యక్షులు రాజు యాదవ్, రామకృష్ణ యాదవ్, ప్రవీణ్ యాదవ్,మల్లేష్ యాదవ్, రవియాదవ్, రాజుయాదవ్ పాల్గొన్నారు.

వైద్యం హబ్‌గా విరజిల్లుతున్న నల్లగొండ

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

వైద్యం హబ్‌గా నల్లగొండ జిల్లా కేంద్రం విరజిల్లుతుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన రోచెస్ ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి మార్గ మధ్యలోనే మరణించిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. నేడు అలా కాకుండా నల్లగొండ జిల్లా కేంద్రంలో వెలసిన ఆసుపత్రులు అధునాతన టెక్నాలజీతో అన్ని సదుపాయాలతో తక్కువ ఖర్చుతో రోగులకు చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. పేద ప్రజలకు అత్యవసర సమయంలో తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్సను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ లచ్చు నాయక్, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ ప్రభాకర్ గౌడ్, డాక్టర్ కామేశ్వరరావు, గోలి అమరేందర్‌రెడ్డి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ మూర్తి పాల్గొన్నారు.

మండలంలోని విద్యాసమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండలంలోని విద్యాసమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ అడవి దేవులపల్లి మండల మహాసభను ఆదివారం స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కూడిన ఎస్ఎఫ్ఐ జెండాను ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు చప్పిడి శ్రవణ్ ఎగరవేసి మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో ఉన్న మొలకచెర్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రదీప్ అనే టీచర్‌ని పెద్దవుర మండల కేంద్రానికి అక్రమ డిప్యూటే షన్ చేయడం వల్ల విద్యార్థులకు నష్టం కలుగుతుందన్నారు. కావున తక్షణమే ఆ టీచర్‌ను తిరిగి యథావిధి స్థానాన్ని కల్పించి పేద విద్యార్థులకు న్యాయం చేయగలరని కోరారు. అనంతరం మండల నూతన కమిటీని 11 మందితో ఎన్నికున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రవణ్ , చంటి, ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, శివమణి, రవి, ఆనంద్, వాసు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటర్ విద్యార్థులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ ఆలేరు రూరల్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు ఎంఈసీ గ్రూప్‌లో మిగిలిపోయిన సీట్లకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ సునీత ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ గ్రూపులలో 9సీట్లు ఉన్నా యని పేర్కొన్నారు.టెన్త్‌లో 6.5 శాతం మార్కులు ఉండి ఆపైన సాధించిన వారు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఉదయం 11 గంటలకు తీసుకొచ్చి కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సిగ్మా న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ మొదటి వార్షికోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని సిగ్మా న్యూరోసూపర్ స్పెషాలిటీహాస్పిటల్‌ను ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం మొదటి వార్షికోత్సవ వేడుకలు డా. చిరంజీవి 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిరంజీవి మాట్లాడుతూ ఖమ్మం, హైదరాబాద్ వెళ్లకుండా పక్షవాతం వచ్చిన పేషెంట్లకు నాలుగున్నర గంటల్లో మా సిగ్మా హాస్పిటల్‌కు తీసుకొస్తే ఒక ఇంజక్షన్ ద్వారా మామూలు మనిషిని చేసే పంపిస్తామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడ కూడా ఇలాంటి సౌకర్యం



లేదన్నారు.మన సూర్యాపేట ప్రజలకు మా సిగ్మా హాస్పిటల్‌లో ఈ సౌకర్యం కల్పిండం ఆనందంగా ఉందన్నారు.మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రోగులకు సుమారు 150 మందికి ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా చూశామన్నారు.అత్యాధునిక పరికరాలు, సాంకేతికతను ఉపయోగించి అత్యంత నైపుణ్యం కలిగిన టీమ్ వర్క్‌తో వైద్య సేవలందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అభి,శివ,శివ కృష్ణ,హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

నవతెలంగాణ-ఆలేరురూరల్

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి భిక్షపతి అన్నారు.ఆదివారం మండలంలోని శర్బనాపురం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గ్రామ గ్రామాన సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అంది అభివృద్ధిపథంలో నడిచాయని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతివనం, వైకుంఠదామం, డంపింగ్‌యార్డు, నర్సరీ మొక్కలు, క్రీడాప్రాంగణాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు ఆటలు ఆడే విధంగా పరికరాలు ఏర్పాటు చేశారన్నారు. ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల గోవర్ధన్,వార్డు సభ్యులు బోడ విజయ్, సీనియర్ నాయకులు మల్లంబాబు, కందులయాదమల్లయ్య,రామచర్లసిద్ధులు, ఏదు వెంకటేష్ పాల్గొన్నారు.

ప్లేట్లు,దుస్తులు, నిత్యావసర వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో ఫాబా ఫౌండేషన్ అనాథ వికలాంగుల ఆశ్రమంలో గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన చిక్కుల హరీష్ నవ్య దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం ప్లేట్లు,దుప్పట్లు,కుర్చీలు, గ్లాసులు,వాటర్ బాటిల్స్,నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా చిక్కుల హరీష్ మాట్లాడుతూ ఈ ఆశ్రమానికి కావాల్సిన నా వంతు సహకారం ముందు కూడా అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫాబావ్యవస్థాపకులు తెమ్మతి సాతులురి,సునీత, కల్యాణి, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదును సెప్టెంబర్ ఒకటో తేదీ వరకు చేసుకోవచ్చని తహసీల్దార్ వీరాబాయ్ అన్నారు.ఆదివారం ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని సందర్భంగా మాట్లాడుతూ ఓటు నమోదు ప్రక్రియ చేసుకోవాలన్నారు.ఓటు నమోదు జాబితాలో తప్పులు ఉన్నట్లయితే వాటిని సరి చేసుకోవాలన్నారు.మండలం వ్యాప్తంగా సుమారు 40.900 ఓటర్లుఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

జనావాసాల నడుమ పారబోసిన షేవింగ్ బ్లేడ్లు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్ నల్లగొండ రోడ్డులో గుడికి ఎదురుగా రోడ్డుపై గుర్తు తెలియనీ వ్యక్తులు షేవింగ్ కటింగ్ కు వాడినటువంటి షేవింగ్ బ్లేడ్లను నిత్యం ప్రజలు నడిచేటటువంటి రోడ్డుపై పారబోశారు దీంతో రహదారిపై వెళ్లేటువంటి వాహనదారులు, ప్రజలు బ్లేడ్లను చూసి భయానికి లోనై తిట్టుకుంటూ వెళ్లిపోతున్నారు వాడినటువంటి షేవింగ్ బ్లేడ్లను ప్రజలు నడిచే దారిపై పోసినటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

సుదర్శన క్రియ కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంగ్ సుదర్శన క్రియ కార్యక్రమం ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లోజు శ్రీకాంత్, ఖమ్మం పాటి సతీష్, పాకాల సత్యనారాయణ, రూపాని రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నడిగూడెంలో వార్డు స్థాయి బూత్ కమిటీల నియామకం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నడిగూడెం గ్రామంలో వార్డు స్థాయి బూతు కమిటీలను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు నియమించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించే దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ మాదా నాగరాజు, కౌన్సిలర్ రాచకొండ సునీల్, మాజీ ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, నాయకులు గిడ్డంగి అంజయ్య మాద వెంకట్ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



గిరిజనుల సంప్రదాయానికి తీజ్ పండుగ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గిరిజనుల సాంప్రదాయానికి తీజ్ పండుగని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుడి తండా గ్రామంలో గిరిజనులు నిర్వహించుకునే తీజ్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేనావత్ అంజలి రాంబాబు నాయక్, ఎంపీటీసీ నేనావత్ రజిత శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ మధు నాయక్, బలరాం నాయక్, గిరిజనులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



మినీ అంగన్వాడీ టీచర్లను గుర్తించిన ఘనత సీఎం కేసీఆర్‌దే

నవతెలంగాణ-నల్లగొండ

దేశంలో ఎక్కడ లేని విధంగా మినీ అంగన్వాడీ టీచర్లను గుర్తించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. మినీ అంగన్వాడీ టీచర్లను ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా అప్ గ్రేడ్ చేయడానికి ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా మినీ అంగన్వాడీ టీచర్స్ అధ్యక్షురాలు గుడిసె ఇందిరా, బీఆర్‌టీయూ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి అవుట రవీందర్, ప్రధాన కార్యదర్శి సుహాసిని, కమిటీ మెంబర్లు సబితా, రాములమ్మ, చంద్రకళ, శైలజ, అనూష, భాగ్య, ధనమ్మ, నాగేంద్ర, జయమ్మ కమల, లలిత, జిల్లా మినీ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మునుగోడు గడ్డ... కాంగ్రెస్ అడ్డా..

- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మర్రిగూడ మండలంలోని నర్సిరెడ్డిగూడెం, శివన్నగూడ, ఇందుర్తి, కొట్టాల, లెంకలపల్లి, గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లా అంటేనే నిక్కచెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలకు పెట్టింది పేరని అన్నారు.నేడు దేశంలో అభివృద్ధి కొనసాగుతుందంటే దానికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీనే అనే అంశాన్ని గుర్తు చేశారు. నేడు కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు బహుజనులను బానిసలుగా చూస్తున్నదని కేవలం ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టి గెలిచిన తర్వాత పట్టించుకునే నాధుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో మునుగోడు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి పలు గ్రామాలలో జెండా ఆవిష్కరణ చేశారు. తమ గ్రామాలకు వచ్చిన ఆయనకు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య, బ్లాక్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జైపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శి కొట్టం శ్రీనివాస్,శ్రీను నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏపల్లి మండలం అక్కంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మాద సునీతగోవర్ధన్‌గౌడ్‌తోపాటు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ జెండా ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించి చైతన్యపరచాలని పార్టీ శ్రేణులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెలుగురి వల్లపు రెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ, తోటకురి పరమేష్, అక్కంపల్లి కలుసాని శ్రీనివాస్‌రెడ్డి, మాద సుధాకర్, యాదగిరి, మేకల ఇద్దయ్య, ఉప సర్పంచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : నల్లగొండ మండలం అన్నెపర్తి గ్రామానికి చెందిన 200 మందికిపైగా మేకల అశోక్‌రెడ్డి, బోయ నాగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల తన క్యాంప్ కార్యాలయంలో వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరూ బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, గాదె రామ్‌రెడ్డి, ఎదుళ్ల అరుణాకర్‌రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మెన్ తవిటి కృష్ణ, మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్, స్థానిక సర్పంచ్ మేకల అరవింద్‌రెడ్డి, రంగారెడ్డి నగర్ సర్పంచ్ మామిళ్ళ సైదులు, పోగాకు గట్టయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు సాదిక్ వల్లి, ఎం.లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కుటుంబ పాలనకు స్వస్తి చెప్పాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణలో కుటుంబం సాగుతుందని మరో మూడు నెలలు తెలంగాణ ప్రజలు దానిని స్వస్తి పలుకుతారని ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ ఎమ్మెల్యే అతుల్ గార్గే అన్నారు. ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్లుగా రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందని తెలంగాణ సంపద దేశ ప్రజలకు కాకుండా కేసీఆర్ ప్రభుత్వం అనుభవిస్తుందని విమర్శించారు. ప్రజాధనాన్ని కొల్లగొడుతూ దుష్టపాలన సాగిస్తున్నాడని తెలంగాణ ప్రజలు ఎంతో తెలివైన వారిని త్వరలోనే కేసీఆర్‌కు ఓటింది బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యకర్తల అభిప్రాయాల మేరకే అభ్యర్థులను ఎంపిక ఉంటుందని, ఇది ఎంతో పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా నిధులు విడుదల చేస్తుందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు, రేపాల పురుషోత్తంరెడ్డి, కన్మంత అశోక్‌రెడ్డి, సత్యప్రసాద్,బంటు గిరి, చిలుకూరు శ్యామ్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పదుల సంఖ్యలో పందుల మృత్యువాత

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రోజురోజుకీ పందులు పదుల సంఖ్యలో మృత్యువాత చెంది దుర్వాసనను వెదజల్లుతుంది.ఆదివారం ఉదయం 5వ వార్డులో 15 పందులు, సాయంత్రానికి అదే వార్డులో 6 పందులు మొత్తం 21 పందులు మృతి చెందాయని స్థానికులు మరియు 5వ వార్డు కౌన్సిలర్ రమేష్ జి తెలిపారు. ఈ మృతి గల కారణాలు తెలియడం లేదని,బహుశా ఏదో పందులకు సంబంధించిన వైరస్ సోకి మృతి చెందుతున్నాయని కౌన్సిలర్ తెలిపారు. వార్డు ప్రజలు ఇచ్చిన సమాచారంతో కౌన్సిలర్ రమేష్ జి వెంటనే స్పందించి వార్డు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ సిబ్బందితో చనిపోయిన పందులను తీసివేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం రోజు కూడా పిలిచిన వెంటనే తక్షణమే మున్సిపల్ సిబ్బంది స్పందించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. గత పది రోజులుగా దాదాపు 200 వరకు పందులు మృతి చెందాయని కౌన్సిలర్ రమేష్ జి తెలిపారు. ఈ విధంగా పందులు మృతి చెందడం పట్ల పందుల పెంపకం దారులు లబో దిబో మంటున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పందులు మృతి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని పందుల పెంపకం దారులు కోరుతున్నారు.

మహిళా కోలాట కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని రావుల పెంట గ్రామంలో మహిళా కోలాట కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామంలో ఉన్న నాలుగు మహిళా కోలాట బృందాలు మన గుడి, మన సంప్రదాయం, మన సంస్కృతి కార్యక్రమంలో భాగంగా మాస్టర్ పల్లా ప్రసాదు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ కోలాట కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పిట్టల జయమ్మ, పోలబోయిన వరలక్ష్మి ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మన సంస్కృతి ,సంప్రదాయాలను కాపాడుకోవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. మహిళా కోలాట కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు గంగారపు లింగమ్మ ,సహాయ కార్యదర్శి తరికొప్పుల నీలమ్మ, జిన్నె శ్రీదేవి, కోశాధికారి శీలం పెద్ద పద్మ ,నాలుగు కోలాట బృందాల సభ్యులు పాల్గొన్నారు.

గడ్డగూడుతండను ప్రత్యేక గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని అన్నారం(బి) గ్రామ పంచాయతీ పరిధిలో గల గడ్డగూడుతండను ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని తండా ప్రముఖులు, గ్రామ పెద్దలు ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్దార్థకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయితీలుగా చేసే సందర్భంలోనే తండా గ్రామ పంచాయితీగా చేయాల్సి ఉన్నప్పటికినీ అనివార్య కారణాల వల్ల చేయలేదన్నారు. దీంతో తండా అభివృద్ధికి నోచుకోలేదని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. గడ్డగూడుతండను ప్రత్యేక గ్రామపంచాయితీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ చిట్టిబాబునాయక్, బాలునాయక్, భాబుసింగ్‌నాయక్, చంద్రు నాయక్, జానునాయక్, రాంబాబు, మంగ్ర, రవి, నాగు,కీమా, మహేష్, శివాజీ, చంద్రశేఖర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.